

ఫ్యాషన్ షోలో పాల్గొన్న అతివల హొయలు

అరకు చలి ఉత్సవ్ అదరహో



బొర్రాగుహలు వద్ద సైక్లింగ్ పోటీలకు జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ దినేశ్‌కుమార్, డీఎస్పీ షెహబాజ్, అరకు సీఐ హిమగిరి

సైక్లింగ్‌తో సంపూర్ణ ఆరోగ్యం

బొర్రాలో సైక్లింగ్ పోటీలను ప్రారంభించిన కలెక్టర్

బైక్‌ను ఢీకొన్న సైక్లిస్ట్‌కు గాయాలు

అనంతగిరి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): యువత సైక్లింగ్ చేసి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని జిల్లా కలెక్టర్ దినేశ్ కుమార్ పిలుపునిచ్చారు. అరకు ఉత్సవ్ రెండో రోజులో భాగంగా శనివారం బొర్రా నుంచి అరకులోయ వరకు జరిగిన సైక్లింగ్ పోటీలకు జెండాను ఊపి ఆయన ప్రారంభించారు. తొలుత సైక్లిస్టులను కలెక్టర్ పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. బొర్రా నుంచి అరకులోయ వరకు 35 కిలోమీటర్ల సైక్లింగ్ చేసుకుంటూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన గోపి అగర్వాల్ ప్రథమ స్థానంలో నిలవగా.. అరకులోయ మండలం దండబాడుకు గ్రామానికి చెందిన ఆరో తరగతి విద్యార్థి పెట్టెలి అజయ్ రెండో స్థానం, విశాఖపట్నం అగనంపూడికి చెందిన ప్రియదర్శిని అనే మహిళా మూడో స్థానంలో నిలిచారు. సైక్లింగ్ పోటీలో అరకు, ఉత్తరప్రదేశ్, విశాఖపట్నం, విజయనగరం చెందిన 12 మంది వరకు పాల్గొన్నారు. పాడేరు డీఎస్పీ ఎస్‌కే.షెహబాజ్, అరకు సీఐ హిమగిరి, అనంతగిరి, అరకు, డుంబ్రిగుడ ఎస్‌ఐలు డీ.శ్రీనివాసరావు, గోపాలరావు, పాపినాయుడు, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సైక్లింగ్‌లో అపశ్రుతి

బొర్రా నుంచి 12 మందితో ఉత్సాహంగా ప్రారంభమైన సైక్లింగ్ పోటీలో అపశ్రుతి చోటుచేసుకుంది. విజయనగరానికి చెందిన అభిషేక్ సైక్లింగ్ చేసుకుంటూ వెళుతుండగా.. గేటువలస దాటిన తరువాత డౌన్ వద్ద గుంతను తప్పించేక్రమంలోని ఎదురుగా వస్తున్న బైక్‌ను ... మిగతా 8వ పేజీలో



ఉత్సవ్ వేదికపై స్టెప్పులేస్తున్న ఐఏఎస్‌లు

రెండో రోజూ రెట్టింపు ఉత్సాహం

- డిగ్రీ కళాశాల మైదానం జనంతో కళకళ
- డ్యాన్స్‌లు చేసిన ఐఏఎస్‌లు
- అలరించిన వందేమాతరం శ్రీనివాస్ పాటలు
- జబర్దస్త్ టీం స్కిట్‌లకు అనూహ్య స్పందన



అరకు చలి ఉత్సవ్ ప్రధాన వేదికపై పర్యాటకులు, స్థానికుల సందడి



అలరించిన గిరిజనుల నృత్యం



రోబో మిర్రర్ షో

అరకులోయ/డుంబ్రిగుడ, ఫిబ్రవరి1 (ఆంధ్రజ్యోతి): అరకులోయలో నిర్వహిస్తున్న అరకు చలి ఉత్సవ్ రెండో రోజు అదిరింది. ఉత్సవ్ జరిగే డిగ్రీ కళాశాల మైదానం సందర్శకులతో కిటకిటలాడింది. ప్రధాన వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పలురకాల గిరిజన సంప్రదాయ, సాంస్కృతిక కార్యక్రమాలు కనువిందుజేశాయి. వీకెండ్ కావడంతో పర్యాటకులు, స్థానిక గిరిజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి సందడి చేశారు. ఫుడ్‌స్టాల్స్ రద్దీగా ఉన్నాయి. మణిపూర్, నాగాలాండ్, తమిళనాడు హ్యాండ్‌లూమ్స్, ఎంబ్రాయిండింగ్ స్టాల్స్ పర్యాటకులతో కిటకిటలాడాయి. బొర్రాగుహలు వద్ద సైక్లింగ్ పోటీలను కలెక్టర్ దినేశ్‌కుమార్ ప్రారంభించారు. బొర్రాగుహలు నుంచి అరకులోయ వరకు ఈ పోటీలను నిర్వహించారు. అలాగే పద్మాపురం గార్డెన్స్‌లో అరకు బొకెలను కలెక్టర్ దినేశ్‌కుమార్, జేసీ అభిషేక్ గౌడ్, ఐటీడీఏ పీవో అభిషేక్, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ ఆవిష్కరించారు. అరకు కాఫీ వలె అరకు బొకెలకు కూడా దేశంలో ప్రముఖ పట్టణాల్లో మార్కెటింగ్ చేయిస్తామని కలెక్టర్ దినేశ్‌కుమార్ ప్రకటించారు.



పాట పాడుతున్న వందేమాతరం శ్రీనివాస్

అలరించిన గిరిజన నృత్యాలు

రెండో రోజు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతేక ఆకర్షణగా నిలిచాయి. వీటిలో చింతూరు కోయడాన్స్, మిర్రర్ డాన్స్, షోఫీ డాన్స్ లతోపాటు అరకులోయ గిరి మహిళాల కుండ ధింసా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విజయనగరం చెక్కభజన, శ్రీకాకుళం తప్పెటగుళ్లు, పార్వతీపురం మన్యం జిల్లా కందికోట్ల ప్రదర్శన, డుంబ్రిగుడ సాగరవలస గిరి యువకుల అరకు బ్యాండ్ ఆకట్టుకున్నాయి.

ఆకట్టుకున్న ట్రైబల్ ఫ్యాషన్ షో

చలి ఉత్సవ్‌లో ప్రధాన వేదికపై తొలిసారిగా ట్రైబల్ ఫ్యాషన్ షో నిర్వహించారు. పలువురు యువతీ, యువకులు ఉల్లాసంగా ఫ్యాషన్ షోలో పాల్గొన్నారు. వీరితోపాటు జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, జేసీ డాక్టర్ అభిషేక్‌గౌడ్, సబ్‌కలెక్టర్ శౌర్యమన్ పటేల్ కుటుంబ సభ్యులు, ఐటీడీఏ ... మిగతా 8వ పేజీలో

నిరాశపరిచిన హెలికాప్టర్ రైడ్

అర్ధంతరంగా ఆపేసిన నిర్వాహకులు

- టిక్కెట్లు తీసుకున్నవారిని కూడా రైడ్‌కు తీసుకు వెళ్లకుండా నిలిపి వేయడంపై తీవ్ర అసంతృప్తి
- నిరాశ చెందిన పర్యాటకులు,స్థానికులు

అరకులోయ, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): అరకు చలి ఉత్సవ్‌లో ఏర్పాటు చేసిన హెలికాప్టర్ రైడ్‌ను రెండో రోజు శనివారం సాయంత్రంతో నిర్వాహకులు అర్ధంతరంగా నిలిపివేశారు. దీంతో పర్యాటకులు తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ఉత్సవ్‌లో ప్రత్యేక ఆకర్షణగా హెలికాప్టర్ రైడ్ నిలిచింది. గురువారం నుంచి అందుబాటులోకి వచ్చిన హెలికాప్టర్ రైడ్‌కు పర్యాటకులు, స్థానికుల నుంచి మంచి ఆదరణ ... మిగతా 8వ పేజీలో



అరకులోయలో హెలికాప్టర్ రైడ్ నిలిపివేయడంతో నిరాశతో వెనుదిరుగుతున్న పర్యాటకులు, స్థానికులు

వ్యసనాలతో బతుకులు ఆగం

కుటుంబాలు ఛిన్నాభిన్నం

- పెరుగుతున్న మద్యం, స్మార్ట్ ఫోన్, ఆన్‌లైన్ బెట్టింగ్/గేమ్స్ అడిక్షన్
- వద్దని కుటుంబ సభ్యులు వారిస్తే దాడులకు కూడా వెనుకాడని వైనం
- తాజాగా ఆన్‌లైన్ గేమ్స్ ఆడొద్దని వారించినందుకు తల్లిని హత్య చేసిన యువకుడు
- దుర్వ్యసనాలకు బానిసలైన వారిలో మానసిక సమస్యలు
- అప్రమత్తత అవసరం
- కౌన్సెలింగ్, మందుల వినియోగం ద్వారా సాధారణ స్థితికి తేవచ్చునంటున్న వైద్యులు



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

'ఆన్‌లైన్‌లో గేమ్స్ ఆడవద్దని వారించినందుకు తల్లిపై కత్తితో దాడి చేశాడో కొడుకు'... ఈ సంఘటన శుక్రవారం నగరంలోనే చోటుచేసుకుంది.

'ఫోన్‌లో గేమ్స్ ఆడుకోనివ్వడం లేదని హరియాణాలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి (15) ఆత్మహత్యకు పాల్పడ్డాడు'

'కృష్ణా జిల్లాలో మద్యానికి బానిసై ఒక యువకుడు ఎక్కడికక్కడ అప్పులు చేశాడు. ఒకరోజు తండ్రి గట్టిగా మందలించడంతో అతనిపైనే గొడ్డలితో దాడికి పాల్పడ్డాడు'

మద్యం, బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్..వంటి వాటికి బానిసలుగా మారి కొందరు వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పే కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులను శత్రువులుగా భావిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో వారిపై దాడులకు పాల్పడడం చేస్తున్నారు.

తీవ్రమైన స్థాయిలో ప్రతిఘటన

మద్యం, బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్ వంటి వాటిని మొదట్లో సరదాగా ప్రారంభిస్తారు. ఆ తరువాత వదలలేని పరిస్థితికి చేరుకుంటారు. ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసలైన విద్యార్థులు తరగతి గదిలో ఉన్నా వారి ఆలోచనలన్నీ వాటి చుట్టూనే తిరుగుతుంటాయి. ఎంత వేగంగా ఇంటికి వెళదామా?, అని ఆలోచిస్తారు. ఇది క్రమంగా వ్యసనంగా మారి గంటల తరబడి ఆన్‌లైన్‌లో గేమ్స్ ఆడుతుంటారు. మద్యం, బెట్టింగ్‌కు బానిసలైనవారు తమ డబ్బులు లేక పోయినా అప్పు చేసి మరీ తాము కోరుకున్నది చేయాలని భావిస్తారు. ఈ క్రమంలో వద్దని వారించే వారిపై దాడులకు కూడా వెనుకాడరని వైద్య నిపుణులు చెబుతున్నారు.

ఇవీ లక్షణాలు

ఇటువంటి వ్యసనాలు (అడిక్షన్స్)తో బాధపడే వారిలో కొన్ని లక్షణాలు ఉంటాయి. తీవ్రమైన ఆందోళన, గాబరాతో ... మిగతా 8వ పేజీలో

పాడేరు ఆర్టీసీ డిపోకు పూర్వవైభవం

13 ఏళ్ల తర్వాత 8 కొత్త బస్సులు

- ఇప్పటికే 2 అందుబాటులోకి.. త్వరలో మరో 6 బస్సులు
- కూటమి ప్రభుత్వ హయాంలో కేటాయింపు
- వైసీపీ ఐదేళ్ల పాలనలోనూ డిపో అభివృద్ధి శూన్యం
- ఉమ్మడి ఏపీలో ఎత్తయిన ప్రదేశంలో ఉన్న ఏకైక డిపో

(పాడేరు/ఆంధ్రజ్యోతి)

పాడేరు ఆర్టీసీ డిపోకు మంచి రోజులొస్తున్నాయి. డిపోకు పూర్వవైభవం సంతరించే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఏజెన్సీలో ఆర్టీసీ డిపో అభివృద్ధి, గిరిజనులకు మెరుగైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.

పాడేరు ఆర్టీసీ డిపో పరిధిలో 42 బస్సులున్నాయి. ఇక్కడి నుంచి చింతపల్లి, జీకేవీధి, కొయ్యూరు మండలం మంప, అరకులోయ, ముంచంగిపుట్టు, రంపచోడవరంతోపాటు, మైదానమైన కాకినాడ, రాజమండ్రి, విశాఖపట్నం, చోడవరం ప్రాంతాలకు బస్సులు నడుస్తున్నాయి. అయితే ప్రధానంగా ఘాట్ మార్గంలోనే అధిక శాతం బస్సులు నడుపుతున్నారు. వాస్తవానికి ఘాట్ మార్గంలో 6 నుంచి 8 లక్షల కిలోమీటర్లు తిరిగిన బస్సుల స్థానంలో కొత్త బస్సులను ప్రవేశపెట్టాలనే నిబంధన ఉన్నప్పటికీ ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో స్థానిక ఆర్టీసీ డిపోలో



రాష్ట్రంలో ఎత్తయిన ప్రదేశంలో ఉన్న పాడేరు ఆర్టీసీ డిపో



ఇటీవల కొత్త బస్సును ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రస్తుతం 12 లక్షల కిలోమీటర్లు తిరిగిన బస్సులే అధికంగా ఉన్నాయి. అయితే ఈ విషయం ఆర్టీసీ ఉన్నతాధికారులకు, పాలకులకు తెలిసినప్పటికీ, లాభాలు రావడం లేదనే కారణంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. అలాగే అధిక శాతం బస్సులు ఘాట్ మార్గంలోనే తిరగడం, రోడ్లు బాగాలేని కారణంగా మైదాన ప్రాంతం కంటే ఇక్కడ తిరిగే బస్సులకు ఎక్కువ మరమ్మతులు వస్తాయని డ్రైవర్లు అంటున్నారు. ఇంజన్ అరుగుదల మొదలుకుని, క్లచ్ పేట్లు కాలిపోవడం, కట్ ప్లేట్‌లు విరిగిపోవడం, రేడియేటర్ త్వరగా వేడెక్కడం, స్టీరింగ్‌కు సంబంధించిన సమస్యలు తరచూ ఏర్పడడం వంటివి చోటు చేసుకుంటున్నాయి. ఈ తరుణంలో స్థానిక డిపోలోని బస్సులపై ఆర్టీసీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాల్సి ఉంది. కాని గత కొన్నాళ్లుగా అందుకు భిన్నమైన పరిస్థితులు ... మిగతా 8వ పేజీలో

జాఫ్రాకు రికార్డు స్థాయి ధర

- ప్రాంతీయ మార్కెట్‌లో కిలో రూ.280కి కొనుగోలు



చింతపల్లి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మన్యంలో జాఫ్రా (అన్నటో) ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి. ప్రాంతీయ మార్కెట్‌లో ప్రైవేటు వర్తకులు, ఎఫ్‌పీవోలు కిలో జాఫ్రా గింజలను రూ.280 ధరకు కొనుగోలు చేస్తున్నాయి. గత ఏడాది కంటే రెట్టింపు ధర లభించడంతో ఆదివాసీ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో పాడేరు, రంపచోడవరం డివిజన్లలో రైతులు పొలాల గట్లపై జాఫ్రాను సాగు చేస్తున్నారు. రైతులు పొలాల గట్లపై కంచెగాను, మరోవైపు అదనపు ఆదాయం కోసం జాఫ్రాను సాగు చేస్తున్నారు. ఈ మొక్కల సాగుకు పెద్దగా పెట్టుబడి పెట్టాల్సిన అవసరం లేదు. మొక్క వేసిన మూడో ఏడాది నుంచి దిగుబడి ప్రారంభం అవుతుంది. వీటికి తెగుళ్లు ఆశించిన దాఖలాలు లేవు. మరికొంతమంది ... మిగతా 8వ పేజీలో

జోలాపుట్టు జలాశయంలో పడవ బోల్తా

- ఇద్దరు బాలుర గల్లంతు
- పడవలో రీల్స్ చేస్తుండగా ప్రమాదం సంభవించినట్టు సమాచారం



అమిత్ (ఫైల్ ఫొటో)



శివ (ఫైల్ ఫొటో)

ముంచంగిపుట్టు ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు సమీపాన గల జోలాపుట్టు జలాశయంలో శనివారం సాయంత్రం పడవ మునిగి ఇద్దరు బాలురు గల్లంతయ్యారు. ప్రమాద సమయంలో పడవలో ముగ్గురు ఉండగా...ఒకరు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. పడవ ఎక్కి ఫొటోలు తీసుకుంటూ రీల్స్ చేస్తుండగా ఈ ప్రమాదం సంభవించినట్టు తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లా బిల్లాపుట్టు పంచాయతీ జోలాపుట్టు (ఆర్‌ఎఫ్ ఒడిశా)కు చెందిన వి.అమిత్ (15), కె.గౌతమ్ (15), వి.శివ (15) స్నేహితులు. వీరు జోలాపుట్టులో పదో తరగతి చదువుతున్నారు. రీల్స్ చేస్తుంటారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం ముగ్గురూ జలాశయం వద్దకు వెళ్లి ఒడ్డున ఉన్న నాటు పడవపై లోపలకు వెళ్లి రీల్స్ చేయసాగారు. ఆ సమయంలో పడవ అదుపుతప్పి బోల్తా పడింది. దీనిని గమనించి జలాశయం గార్డ్ కేకలు వేస్తూ ప్రమాదం జరిగిన ప్రదేశం వైపు వెళ్లారు. అక్కడకు చేరుకునేలోపు గౌతం ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకుని, భయంతో పారిపోగా, అమిత్, శివ నీట మునిగిపోయారు. విషయం తెలుసుకున్న బాలుర కుటుంబ సభ్యులు, స్థానికులు సంఘటనా స్థలానికి పెద్ద సంఖ్యలో చేరుకొని రాత్రి ఎనిమిది గంటల వరకూ సెల్, టార్చ్ లైట్లతో జలాశయం పరిసరాల్లో వెతికినా ఫలితం కానరాలేదు. ఒడిశా అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. వారు అక్కడకు చేరుకొని గాలింపులు చేపట్టినా గల్లంతైన బాలుర ఆచూకీ లభించలేదు. ఆదివారం మరోసారి గాలింపులు చేపడతామని వారు చెప్పారు. ఒడిశా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

సీలేరు కాంప్లెక్సుకు అవార్డు

లక్ష్యాన్ని మించి జల విద్యుదుత్పత్తి

- లక్ష్యం 2,279 మిలియన్ యూనిట్లు కాగా 2,308 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి
- సంబరాలు జరుపుకున్న జెన్‌కో అధికారులు, సిబ్బంది



2024 సంవత్సరానికి విద్యుత్ ఉత్పత్తిలో సీలేరు కాంప్లెక్సుకు వచ్చిన ఉత్తమ అవార్డుతో ఈఈ రాజేంద్రప్రసాద్, ఇతర ఇంజినీర్లు

సీలేరు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి):

జలవిద్యుదుత్పత్తిలో 2023-2024 సంవత్సరానికి సీలేరు కాంప్లెక్సుకు ఓవరాల్‌గా ఉత్తమ పురస్కారం లభించిందని స్థానిక జలవిద్యుత్ కేంద్రం జెన్‌కో ఈఈ రాజేంద్రప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక జలవిద్యుత్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెన్‌కో ఉన్నతాధికారులు ఉత్తమ పురస్కారాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా జెన్‌కో ఈఈ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సీలేరు కాంప్లెక్సు పరిధిలోని పొల్లూరు, డొంకరాయి, సీలేరు, మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రాల్లో 2023-2024 సంవత్సరంలో 2,279 మిలియన్ యూనిట్లు విద్యుదుత్పత్తి లక్ష్యం కాగా 2,308 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేయడంతో ఈ అవార్డు దక్కిందన్నారు. సీలేరు కాంప్లెక్సులోని కాంట్రాక్టు కార్మికుల నుంచి ఇంజనీర్లు, చీఫ్ ఇంజనీర్ వరకు అందరి కృషి ఫలితంగానే ఈ అవార్డు వచ్చిందన్నారు. ఈ ఏడాది కూడా ఉత్తమ పురస్కారం సాధిస్తామని ఈఈ రాజేంద్రప్రసాద్ అన్నారు. అనంతరం ఉద్యోగులు, ఇంజనీర్లకు మిఠాయిలను పంచి పెట్టి సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో జెన్‌కో ఏడీఈలు అప్పారావు, శ్రీధర్‌కుమార్, సత్యనారాయణ, సుమన్, ఏఈఈలు నాగబాబు, భాషా, జేఈ శ్రీధర్, విజిలెన్స్ సిబ్బంది సుధాకర్, కోటేశ్వరరావు, జెన్‌కో సిబ్బంది పాల్గొన్నారు.

వ్యసనాలతో బతుకులు ఆగం

... 7వ పేజీ తరువాయి

ఉంటారు. ఇంటికి ఆలస్యంగా వస్తుంటారు. వచ్చిన వెంటనే ఫోన్/కంప్యూటర్ ముందు కూర్చుంటారు. తినే సమయంలో కూడా ఫోన్‌తోనే గడుపుతారు. ప్రతి చిన్నదానికి తీవ్రంగా స్పందిస్తుంటారు. గట్టిగా కేకలు వేయడం, అరవడం చేస్తుంటారు. మద్యం/డ్రగ్స్ వంటి వాటికి బానిసలైన వారిలో ఆందోళన, పనిపై శ్రద్ధ పెట్టలేకపోవడం, డబ్బులు కోసం వెతకడం, అప్పులు చేయడం, ఇంటికి ఆలస్యంగా రావడం, కుటుంబ సభ్యులతో మాట్లాడకపోవడం వంటి లక్షణాలు ఉంటాయి. బెట్టింగ్ అడిక్షన్‌తో బాధపడేవారిలోనూ ఇటువంటి లక్షణాలే ఉంటాయి. అప్పులు చేయడం, పనిపై శ్రద్ధ పెట్టక పోవడం, తప్పుడు మార్గాలను అనుసరించడం, కుటుంబ సభ్యులపై తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేయడం వంటి లక్షణాలు ఉంటాయి. ఇంట్లో తెలియకుండా భారీగా అప్పులు చేస్తుంటారు.

చికిత్స ఇలా..

ఇటువంటి వ్యసనాలతో బాధపడే వారికి లక్షణాలను బట్టి చికిత్స చేయించాల్సి ఉంటుంది. మందులు, కౌన్సెలింగ్, గ్రూప్, ఫ్యామిలీ థెరపీలతో సాధారణ స్థితికి తీసుకురావచ్చు. వీరి వ్యవహారశైలిని నిశితంగా గమనించడం ద్వారా ప్రాథమిక దశలోనే చాలావరకు సమస్యను గుర్తించేందుకు అవకాశం ఉంది.

అన్ని వయసుల వారిలోనూ..

ఫోన్ అడిక్షన్ తొమ్మిది నుంచి 25 ఏళ్లలోపు వారిలో అధికంగా కనిపిస్తోంది. మద్యం/డ్రగ్స్ వంటి వాటికి బానిసలుగా మారుతున్న వారిలో 20 నుంచి 50 ఏళ్లలోపు వయసువారు ఉంటున్నారు. జూదాలకు అలవాటుపడిన వారిలో 20 నుంచి 40 ఏళ్లలోపువారు అధికంగా ఉంటున్నారు. విద్యార్థులు, ఉద్యోగాలు చేసే వాళ్లు ఈ తరహా వ్యసనాలకు బానిసలుగా మారు తున్నట్టు వైద్య నిపుణులు చెబుతున్నారు.

ప్రాథమిక స్థాయిలో గుర్తించడం కీలకం

- డాక్టర్ రామిరెడ్డి, ప్రభుత్వ మానసిక ఆస్పత్రి సూపరింటెండెంట్

వ్యసనం స్థాయికి వెళ్లడానికి కొంత సమయం పడు తుంది. కనీసం మూడు నుంచి ఆరు నెలలు సమ యంలో అలవాటు వ్యసనంగా మారి అది లేకపోతే ఉండలేని స్థితికి చేరుతుంది. ఈ సమయంలోనే సదరు అలవాట్లను గుర్తించి వాటికి వారిని దూరం చేయడం చాలా సులభం. వ్యసనం నుంచి విముక్తి చేసేందుకు మందులు, కౌన్సెలింగ్ వంటివి ఉన్నాయి. అందుకు వాళ్లు సహకరించే పరిస్థితి కొన్నిసార్లు ఉండదు. ఈ తరహా వ్యసనాలతో బాధపడే వారిలో కొన్ని మానసిక సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి ప్రవర్తించే తీరు భిన్న రకాలుగా ఉంటుంది. సకాలంలో గుర్తించి మెరుగైన వైద్య సేవలు, కౌన్సెలింగ్ అందించడం అత్యంత కీలకం.

పాడేరు ఆర్టీసీ డిపోకు పూర్వవైభవం

... 7వ పేజీ తరువాయి

కొనసాగాయి. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో స్థానిక ఆర్టీసీ డిపో అభివృద్ధికి లేదా కొత్త బస్సులను రప్పించే విషయంలో ఎటువంటి చర్యలు చేపట్టలేదు.

ఎత్తయిన ప్రదేశంలో ఉన్న డిపోగా గుర్తింపు

స్థానిక ఆర్టీసీ డిపో సముద్రమట్టానికి 3,500 అడుగుల ఎత్తులో ఉండడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎత్తయిన ప్రదేశంలో ఉన్న డిపోగా గుర్తింపు ఉంది. అలాగే గిరిజన ప్రాంతంలో ఏర్పాటుచేసిన డిపోగా, అధిక శాతం గిరిజన ప్రయాణికులకు సేవలందిస్తున్న రవాణా శాఖగా ప్రత్యేకతను సంతరించుకుంది. అయినప్పటికీ పాలకుల నిర్లక్ష్యంతో ఒక సందర్భంలో డిపో ఉనికి కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. నష్టాలు వస్తున్నాయనే కారణంతో స్థానిక డిపోను పూర్తిగా ఎత్తేయాలని ఆర్టీసీ అధికారులు భావించారు. కాని పలువురు ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాలు, ప్రజల ఒత్తిడి మేరకు ఆ చర్యలను ఆర్టీసీ అధికారులు విరమించుకున్నారు. గిరిజన ప్రాంత ప్రజలకు రవాణా సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో 1987లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఇక్కడ ఆర్టీసీ డిపోను ఏర్పాటు చేసి ఏజెన్సీలో ప్రజా రవాణా సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది.

కూటమి ప్రభుత్వం రాకతో పూర్వ వైభవం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో స్థానిక ఆర్టీసీ డిపోకు పూర్వవైభవం సంతరించుకోవడం ఖాయమని ఆర్టీసీ అధికారులు, కార్మికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ విజయనగరం రీజియన్ ఛైర్మన్‌గా సియ్యారి దొన్నుదొరను ప్రభుత్వం నియమించడంతో ఆయన స్థానిక డిపోను అభివృద్ధి చేసేందుకు చర్యలు ప్రారంభించారు. అందులో భాగంగానే స్థానిక డిపోకు 8 కొత్తబస్సులు కేటాయించేలా చేశారు. అందులో భాగంగా ఇటీవల 2 బస్సులు మంజూరు చేయడం, ఆయనే స్వయంగా జనవరి 24న ప్రారంభించారు కూడా. అలాగే మిగిలిన 6 బస్సులను త్వరలోనే రప్పిస్తామని ప్రకటించారు. అలాగే ఇన్నాళ్లు నిర్లక్ష్యానికి గురైన స్థానిక ఆర్టీసీ డిపోతోపాటు పాడేరు, అరకులోయలోని బస్ కాంప్లెక్స్‌లను సైతం అభివృద్ధి చేస్తామని దొన్నుదొర పేర్కొన్నారు. ఇదిలా ఉండగా స్థానిక ఆర్టీసీ డిపోనకు 2012లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలోని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పసుపులేటి బాలరాజు 8 కొత్త బస్సులను తీసుకువచ్చారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు స్థానిక డిపోనకు కొత్త బస్సుల ఊసే లేదు. తాజాగా కూటమి ప్రభుత్వం ఆర్టీసీపై ప్రత్యేక దృష్టి సారిస్తుండడంతో పూర్వ వైభవం వచ్చే అవకాశాలున్నాయని ఆర్టీసీ అధికారులు, కార్మికులు భావిస్తున్నారు.

గ్రామ కంఠాల ఆక్రమణలు తొలగింపు

మునగపాక, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ స్థలాలను, కొండ ప్రాంతాలను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ ఆదిఉమా మహేశ్వరరావు హెచ్చరించారు. ఒంపోలు, కాకరాపల్లి, వెంకటాపురం గ్రామాల్లో గ్రామ కంఠాల్లో అక్రమ నిర్మాణాలను పరిశీలించి, తొలగింపు చర్యలు చేపట్టారు.

రెండో రోజూ అదే సందడి

అరకు చలి ఉత్సవ్‌లో అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు



ఫ్యాషన్ షోలో వాక్ చేస్తున్న జేసీ అభిషేక్ గౌడ్



ఫ్యాషన్ షోలో వాక్ చేస్తున్న పీవో అభిషేక్



ప్రధాన వేదికపై ఫ్యాషన్ షోలో అందాల భామలతో వాక్ చేస్తున్న జిల్లా కలెక్టర్ కేఎస్ దినేశ్‌కుమార్



పద్మాపురం గార్డెన్‌లో అరకు పూల బొకెను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దినేశ్‌కుమార్, పీవో అభిషేక్, జేసీ అభిషేక్ గౌడ్



అరకులోయ ఎంపీడీవో ఆఫీస్ సమీపంలో పార్కును ప్రారంభించిన కలెక్టర్ దినేశ్‌కుమార్, ఉపాధి హామీ సిబ్బంది



అరకులోయ చలి ఉత్సవ్ ప్రధాన వేదికపై తప్పెటగుళ్లు ఆడుతున్న శ్రీకాకుళం కళాకారులు



అరకులోయ చలి ఉత్సవ్ ప్రధాన వేదికపై గిరిజనుల ఫ్యాషన్ షో



అరకులోయ చలి ఉత్సవ్ ప్రధాన వేదిక వద్ద ఆశీనులైన కలెక్టర్, జేసీ, సబ్ కలెక్టర్ కుటుంబ సభ్యులు



ఉత్సవ్ ప్రధాన వేదికపై జబర్దస్త్ స్కిట్



ఉత్సవ్ ప్రధాన వేదికపై లంబాడి నృత్యం



ఉదయం ఎనిమిది గంటల సమయంలో ఎలమంచిలిలో మంచు



రైల్వే స్టేషన్ వద్ద..

ఎలమంచులి

- తెల్లవారుజాము మూడు గంటల నుంచి ఆరంభం
- ఉదయం 8.30 గంటలైనా వీడని తెరలు
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న పరిసర ప్రాంతాల ప్రజలు



ఎలమంచిలి ప్రధాన రహదారిపై మంచు ముసుగులో రాకపోకలు

ఎలమంచిలి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : పట్టణ, పరిసర ప్రాంతాలు శనివారం ఏజెన్సీ వాతావరణాన్ని తలపించాయి. వేకువజాము మూడు గంటల నుంచి అంతటా దట్టంగా పొగమంచు కమ్ముకుంది. ఉదయం ఎనిమిదిన్నర గంటలైన మంచుతెరలు వీడలేదు. ఎదురుగా ఉన్న మనిషి సైతం కనిపించని పరిస్థితి నెలకొనడంతో అంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాహనచోదకులు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించారు. ప్రధాన రహదారిపై వాహనాలు నెమ్మదిగా ప్రయాణం సాగించాయి. ఎలమంచిలి రైల్వే స్టేషన్, బస్టాండ్‌తో పాటు ప్రధాన జంక్షన్లలో మంచు జల్లుల్లా కురవడంతో బోసిపోయి కనిపించాయి. ఇంతకు ముందెన్నడూ ఇంతలా మంచు చూడలేదని పలువురు తెలిపారు. అయితే కొందరు యువకులు మాత్రం ఈ వాతావరణాన్ని తెగ ఎంజాయ్ చేస్తూ సెల్ఫీలకు దిగుతూ సందడి చేశారు.

అపరాలు, మొక్కజొన్న పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

- తెగుళ్ల నివారణకు రైతులకు సూచనలు

ఎలమంచిలి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం ఎలమంచిలితో పాటు పులపర్తి, కృష్ణాపురం గ్రామాల్లో శనివారం అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, ఎలమంచిలి శాస్త్రవేత్తలు పర్యటించారు. ఈ సందర్భంగా అపరాలు, మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్.ఎస్. కుమారి, ఏవో మోహన్‌రావు మాట్లాడుతూ మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. అలాగే, అపరాలపై బూడిద తెగులు నివారణకు నీటిలో కరిగే గంధకం మూడు గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. అపరాలలో మారుకా మచ్చల పురుగు ఆశించే అవకాశం కూడా ఉన్నందున పురుగు ఉధృతి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. నివారణకు క్లోరోపైరిఫాస్ 2.5 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి చల్లాలన్నారు. అనంతరం రైతుల సందేహాలను నివృత్తి చేశారు. అలాగే, పలు పంటల సాగులో పద్ధతులను వివరించారు. వ్యవసాయ విస్తరణాధికారి అరుణ తదితరులు పాల్గొన్నారు.



పులపర్తిలో అపరాల పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

లంబసింగికి పర్యాటకుల తాకిడి

చింతపల్లి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి):ఆంధ్ర కశ్మీర్ లంబసింగికి పర్యాటకుల తాకిడి పెరిగింది. శనివారం లంబసింగి ప్రకృతి అందాలను వీక్షించేందుకు పర్యాటకులు భారీగా తరలి వచ్చారు. అరకు ఉత్సవాలకు వచ్చిన పర్యాటకులు సైతం లంబసింగి సందర్శనకు అధిక సంఖ్యలో వచ్చారు. దీంతో ఉదయం ఐదు గంటల నుంచే చెరువులవేనం వ్యూపాయింట్, లంబసింగి జంక్షన్, భీమనాపల్లి, తాజంగి జలాశయం వద్ద పర్యాటకుల సందడి ప్రారంభమైంది. చెరువులవేనం వ్యూపాయింట్ వద్ద పర్యాటకులు మంచు అందాలను తిలకిస్తూ ఎంజాయ్ చేశారు. ప్రకృతి అందాల సరసన ఫొటోలు తీసుకునేందుకు పోటీపడ్డారు.



చెరువులవేనంలో మంచు అందాలను తిలకిస్తున్న పర్యాటకులు

సైక్లింగ్‌తో సంపూర్ణ ఆరోగ్యం

... 7వ పేజీ తరువాయి

ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలోని సైక్లిస్ట్ అభిషేక్‌కు గాయాలు కావడంతో 108 వాహనంలో అనంతగిరి ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యసేవలు నిమిత్తం మైదాన ప్రాంతానికి తరలించారు.

యువత సైక్లింగ్ చేయాలి



యువత సైక్లింగ్‌పై దృష్టిపెట్టాలి. సైక్లింగ్ చేస్తే ఉత్సాహంగా ఉంటాం. అంతేకాదు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. యువత చెడు మార్గాలపై వెళ్లే కన్నా స్పోర్ట్స్‌పై దృష్టిపెట్టాలి. అరకు ఉత్సవ్‌లో సైక్లింగ్ ప్రథమ స్థానంలోని నిలవడం ఆనందంగా ఉంది.

గోపి అగర్వాల్, ఉత్తరప్రదేశ్

తండ్రి ప్రోత్సాహంతో సైక్లింగ్‌పై ఆసక్తి



నా తండ్రి టైకూన్ పర్వత శిఖరాలను అధిరోహించడంతో పాటు ర్యాపిల్లింగ్ పోటీల్లో పాల్గొనేవారు. తద్వారా మంచిపేరు ప్రఖ్యాతలను సంపాదించుకున్నారు. నేను కూడా అలాగే మంచిపేరు సంపాదించుకోవాలని ఆసక్తితో పాల్గొన్నాను. నా తండ్రి ప్రోత్సాహంతో సైక్లింగ్‌పై దృష్టిపెట్టాను. రెండో స్థానంలోని నిలవడం సంతోషంగా ఉంది..

పెట్టెలి అజయ్, సైక్లిస్ట్, దండబాడు గ్రామం

సైక్లింగ్‌పై ఆసక్తితో వచ్చా..



సైక్లింగ్‌పై ఆసక్తితో అగనంపూడి నుంచి వచ్చాను. ఉత్సవ్‌లో సైక్లింగ్ పోటీల్లో మూడో స్థానంలో నిలవడం ఆనందంగా ఉంది. ఉత్సవ్‌లో ప్రతి ఏటా సైక్లింగ్ పోటీలు నిర్వహించాలి.

ప్రియదర్శిని, సైక్లిస్ట్, అగనంపూడి

అరకు చలి ఉత్సవ్ అదరహో

... 7వ పేజీ తరువాయి

పీవో అభిషేక్ ఫ్యాషన్ షోలో పాల్గొని అందర్నీ అలరించారు.

డ్యాన్స్ చేసిన ఐఏఎస్‌లు

అరకు చలి ఉత్సవ్‌లో జిల్లా కలెక్టర్ దినేశ్‌కుమార్ టీమ్ లీడర్‌గా వ్యవహరించి, జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో, సబ్‌కలెక్టర్‌లతో వర్క్ చేయించారు. ఈ నలుగురు ఐఏఎస్‌లు ధింసా నృత్యం, డాన్స్‌లు, ఫ్యాషన్ షోల్లో తమదైన శైలిలో వ్యవహరించారు. తామంతా మీతోనే ఉన్నామంటూ గిరిజనులతో మమేకమయ్యారు. ఐటీడీఏ పీవో అభిషేక్ మరో అడుగు ముందుకేసి పాటలు పాడి అందరినీ అలరించారు.

విడుదగల్ పార్కును ప్రారంభించిన కలెక్టర్

ఎంపీడీఓ కార్యాలయానికి సమీపంలో ఎంపీడీవో లవరాజు ఆధ్వర్యంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది గ్రీడ్ టుడే.. బెటర్ టుమారో నినాదంతో చిన్న పార్కును ఏర్పాటు చేశారు. ఈ పార్కును జిల్లా కలెక్టర్ దినేశ్‌కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ పార్కుకు విడిదగల్ అనే తమిళ పేరును కలెక్టర్ పెట్టారు. అదేవిధంగా కలెక్టర్ దినేశ్‌కుమార్ తన తల్లి షన్ముగవల్లి పేరున మొక్కను నాటారు. పాల్గొన్న ఎస్‌డీసీ అంబేడ్కర్, అరకు సబ్ డీఎఫ్‌వో ఉమామహేశ్వరి, డీఎల్‌పీవో కుమార్, పీఆర్ డీఈఈ రాముమ్, ఎంపీడీవో తలరాజు వారి తల్లుల పేరున మొక్కలు నాటారు. వెదురుతో ఎంట్రన్స్ ఆర్చ్‌ను తయారు చేసి చక్కటి నినాదాన్ని పెట్టారని ఎంపీడీవో లవరాజు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీవో శారదా, సూపర్‌వైజర్లు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అరకు బొకేను ఆవిష్కరించిన అధికారులు

అరకు చలి ఉత్సవ్‌లో భాగంగా శనివారం పద్మాపురం బొటానికల్ గార్డెన్‌లో కలెక్టర్ దినేశ్‌కుమార్, జేసీ అభిషేక్‌గౌడ్, పీవో ఐటీడీఏ అభిషేక్ అరకు బొకేను ఆవిష్కరించారు. పద్మాపురం గార్డెన్‌లో లభ్యమయ్యే పూలతో తయారు చేసిన ప్లాస్టిక్ రహిత నేచురల్ బొకెలను జిల్లా కలెక్టర్, జేసీ, పీవోలకు గార్డెన్ ఇన్‌చార్జి బొంజిబాబు అందజేశారు. ఈ బొకేలను మార్కెట్‌లో విక్రయించేందుకు మరింత ఆకర్షణీయంగా డిజైన్ చేసేందుకు విశాఖపట్నం నుంచి డిజైనర్స్‌ను రప్పించి స్థానికులకు శిక్షణ కల్పించనున్నారు. అరకు కాఫీ మాదిరిగా అరకు బొకేను విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాద్ వంటి పట్టణాల్లో విక్రయించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ దినేశ్‌కుమార్ ప్రకటించారు.

హెలికాప్టర్ రైడ్‌కు అనూహ్య స్పందన

అరకు చలి ఉత్సవ్‌లో భాగంగా ఏర్పాటు చేసిన హెలికాప్టర్‌రైడ్‌కు ప్రజలు, పర్యాటకుల నుంచి అనూహ్య స్పందన లభించింది. అరకులోయ అందాలు ఆకాశం నుంచి చూడడానికి స్థానికులు, పర్యాటకులు పెద్ద ఎత్తున ఉత్సాహం చూపారు. ఆరు నిమిషాలపాటు రైడ్ చేసేందుకు నాలుగు వేల రూపాయలు, పిల్లలకు రెండు వేల రూపాయలు చార్జి చేస్తున్నారు. అయినప్పటికీ హెలికాప్టర్ ఎక్కేందుకు ప్రజలు ఇష్టపడుతున్నారు.

అరకులోయను సందర్శించిన పరిశ్రమలశాఖ మంత్రి

రాష్ట్ర ఎంఎస్ఎం శాఖ, సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం అరకులోయను సందర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో హెలికాప్టర్ రైడ్‌లో పాల్గొన్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ అరకుచలి ఉత్సవ్‌కు అన్ని వర్గాల నుంచి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. అదేవిధంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అద్భుతంగా ఉందన్నారు.

నిరాశపరిచిన హెలికాప్టర్ రైడ్

... 7వ పేజీ తరువాయి

లభిస్తున్నది. ఉత్సవ్ మరో రోజు ఉండగానే అర్ధంతరంగా రైడ్‌ను శనివారం సాయంత్రం 5 గంటలకు నిలిపివేశారు. ఇక్కడ హెలికాప్టర్ శ్రీకాకుళం జిల్లా అరసవల్లికి వెళ్లిపోయింది. ఉదయం నుంచి పలువురు ఉన్నతాధికారులు, అధికారులు, స్థానికులు, పర్యాటకులు రైడ్‌లో పాల్గొనేందుకు టిక్కెట్లు తీసుకొని వేచి ఉన్నారు. అయితే టిక్కెట్లు తీసుకున్న వారుండగానే నిలిపివేసి వెళ్లిపోవడంపై టిక్కెట్లు తీసుకున్న వారు, రైడ్ చేసేందుకు వచ్చిన వారంతా తీవ్ర నిరాశ చెందారు. నిర్వాహకులు వ్యవహార తీరుపై మండిపడ్డారు. అనంతరం టిక్కెట్లు తీసుకున్న వారికి డబ్బులు వెనక్కి ఇచ్చేశారు. ఈ విషయంలో అధికారులు జోక్యం చేసుకోకపోవడంపై పర్యాటకులు, స్థానికులు తీవ్ర అంతృప్తి వ్యక్తం చేశారు.

జాఫ్రాకు రికార్డు స్థాయి ధర

... 7వ పేజీ తరువాయి

రైతులు ఆదాయం కోసం పొలాల్లో సాగు చేస్తున్నారు. జాఫ్రా గింజల నుంచి సహజ సిద్ధమైన రంగు లభిస్తుంది. దీంతో జాఫ్రాను ఆర్గానిక్ ఫుడ్ కలర్స్‌గానూ, కాస్మోటిక్స్‌లోనూ అధికంగా ఉపయోగిస్తున్నారు. ఆహార ఉత్పత్తులు, కాస్మోటిక్స్‌లో సింథటిక్ కలర్స్ వినియోగించడం వల్ల గతంలో జాఫ్రా గింజలకు ధర తక్కువగా ఉండేది. ప్రస్తుతం ఆర్గానిక్ ఉత్పత్తులకు మార్కెట్‌లో అధిక డిమాండ్ పెరగడంతో జాఫ్రా గింజలకు మంచి ధర లభిస్తున్నది. 2023 వరకు జాఫ్రా గింజలను ప్రాంతీయ మార్కెట్‌లో ప్రైవేటు వర్తకులు కిలో రూ.90 నుంచి రూ.100కు కొనుగోలు చేసేవారు. 2024లో ఒకేసారి జాఫ్రా ధర రూ.170కి పెరిగింది. దీంతో ఆదివాసీ రైతులు ఈ గింజలను ప్రత్యేకంగా సేకరించి మార్కెట్ చేసుకుంటున్నారు. 2025వ సంవత్సరంలో మార్కెట్ ప్రారంభంలోనే జాఫ్రా గింజలకు రూ.280 ధర లభించింది. జాతీయ మార్కెట్‌లో కిలోకి రూ.350 ధర లభిస్తున్నది. గిరిజన ప్రాంతంలో జాఫ్రా గింజలను కొనుగోలు చేసేందుకు వర్తకులు పోటీ పడుతున్నారు. చింతపల్లి, జీకేవీధి, జి.మాడుగుల మండలాల్లో ధింసా ఆర్గానిక్ రైతు ఉత్పత్తిదారుల సంఘం కిలో రూ.280 గరిష్ట ధరకు కొనుగోలు చేస్తుందని సీఈవో వాడకాని దేవి ప్రవళిక తెలిపారు.

ఆకలి సూచీలో 106వ స్థానంలో భారత్

- రైతుల ఆత్మహత్యలు.. ఆకలిచావులను పట్టించుకోని బీజేపీ ప్రభుత్వం: ఎంఏ బేబి
- కేంద్రం హోదా ఇస్తే.. పరిశ్రమలు అవే వస్తాయి: వీఎస్ఆర్
- నెల్లూరులో ప్రారంభమైన సీపీఎం రాష్ట్ర మహాసభలు

నెల్లూరు (వైద్యం), ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): 'ప్రపంచంలోని 127 దేశాల్లో ఆకలి సూచికలో భారతదేశం 106వ స్థానంలో ఉంది. కడుపు నిండా తిండి పెట్టలేని పరిస్థితి దేశంలో ఉంది' అని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎంఏ బేబి వెల్లడించారు. ఆపార్టీ 27వ రాష్ట్ర మహాసభలు శనివారం నెల్లూరులో ప్రారంభ మయ్యాయి. మూడు రోజులపాటు ఈ సభలు జరిగే అనిల్ గార్డెన్స్‌కు సీతారాం ఏచూరి ప్రాంగణంగా నామకరణం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎంఏ బేబి మాట్లాడుతూ.. 'దేశంలో ఆకలి కేకలు వినిపిస్తున్నా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది. ఆర్థికవేత్తలు ఎన్ని సూచనలు చేసినా కేంద్రం తగిన విధంగా స్పందించకపోవటంతో గిరిజనులు, వెనుకబడిన వర్గాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. గడిచిన ఎనిమిదేళ్లలో 1,00,474 మంది రైతులు, రైతు కూలీలు ఆత్మహత్య చేసుకున్నారు. ప్రతి 24 గంటలకు 34 మంది రైతులు, కూలీలు ఆత్మహత్య చేసుకుంటుంటే బీజేపీ ప్రభుత్వం ఏం చేస్తోంది? ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల్లో పూర్తిగా ముస్లింలు ఉన్న నియోజకవర్గాల్లో బీజేపీ గెలవడానికి కారణం... కొన్ని ప్రాంతాల్లో ముస్లిం ఓటర్లను ఓట్లు వేయకుండా భయపెట్టింది. మరికొన్ని చోట్ల భయపెట్టి ఓట్లు వేయించుకుంది. వామపక్ష నేతలు అధికారంలో ఉన్న దేశాల్లో ఎన్నో సంస్కరణలు జరుగుతున్నాయి. ఆయా దేశాలను చూసి నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది' అని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.... 'బీజేపీ, మతతత్వాన్ని రెచ్చగొట్టి మతాల మధ్య చిచ్చు పెడుతోంది. ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఏపీకి ఇప్పటివరకు రూ.3 లక్షల కోట్ల నిధులు ఇచ్చినట్లు ప్రకటించారు. ఆ నిధులు ఏమయ్యాయో సీఎం చంద్రబాబు స్పష్టం చేయాలి. ఈ నిధులే వచ్చి ఉంటే రాష్ట్రంలో టీడీపీ ఇచ్చిన హామీల ప్రకారం రైతులకు రూ.20 వేలు ఇవ్వవచ్చు కదా? అలాగే విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ హామీ కూడా అమలు చేయాలి' అని విజ్ఞప్తి చేశారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. 'దావోస్ వెళ్లి పారిశ్రామికవేత్తలను కలిసి పరిశ్రమలు తెవడానికి కృషి చేస్తున్నట్లు చంద్రబాబు చెబుతున్నారు. అదే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చి ఉంటే పరిశ్రమలు వాటంతట అవే వస్తాయన్న విషయాన్ని ఆయన గుర్తించాలి. ప్రత్యేక హోదాపై ఒత్తిడి చేయాలి' అని డిమాండ్ చేశారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎంఏ గఫూర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు అరుణ్‌కుమార్, పుణ్యవతి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



సీపీఎం రాష్ట్ర మహాసభల ప్రారంభం సందర్భంగా పతాకావిష్కరణ చేస్తున్న సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఏ బేబి, బీవీ రాఘవులు, ఆ పార్టీ నేతలు వి.శ్రీనివాసరావు, గఫూర్, మధు, బాబూరావు

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు

వరుడు కావలెను



★ ఆర్యవైశ్య (22y & 24y & 25y & 27y & 29y & 31y & 32y & 34y & 35y & 37y & 38y & 39y & 40y & 42y & 44y & 45y & 47y & 49y & 51y & 52y & 54y & 56y & 58y & 59y / జి.సుధాకరగుప్త "మా సేవ" (Since 1998)PH/WA:9291503949 AJH-003017

★ 55y / రెండవ పెళ్ళి / విడో / Fair / Govt. Job/ పిల్లలు లేరు / సొంత ఇల్లు రెంట్స్/ ఎలాంటి బాధరబందీలేని ఏకైక వధువుకు వరుడు కావలెను. (కుల/ఆస్తి పట్టింపు లేదు) ఫోన్ : 7995379608 AJH-003017

★ 62y / రెండవ పెళ్ళి / విడో / ఫెయిర్ / Govt.Rtd / పిల్లలు లేరు / సొంత ఇల్లు రెంట్స్ / సొంత వ్యవసాయ భూమి / ఎలాంటి బాధరబందీలేని అందమైన ఏకైక వధువుకు వరుడు కావలెను. (కుల/ఆస్తి పట్టింపు లేదు) ఫోన్ : 9030858258 AJH-003016

★ రజక / 44y / 5'2" / 2వ పెళ్ళి / విడో / డిగ్రీ / ప్రైవేట్ జాబ్ / 1 డాటర్ / అందమైన వధువుకి (40-50) సం.ల లోపు వరుడు కావలెను. (నో బ్రోకర్స్) ఫోన్ : 6304532708 AJH-002785

★ కుల ఆస్తి పట్టింపు లేదు / చౌదరి / లేట్ మ్యారేజ్ / డాక్టర్ / ఫెయిర్ / రేడియాలజిస్ట్ / 41y / 5'6" / వెల్ సెటిల్డ్‌ఫ్యామిలీ / మంచి ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. వాట్సాప్: 9703046485 AJH-002785

★ కుల ఆస్తి పట్టింపు లేదు / చౌదరి /43y / 5'6" / విడో / ఫెయిర్ / కార్డియాలజిస్ట్ / వెల్ సెటిల్డ్‌ఫ్యామిలీ / మంచి ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. వాట్సాప్: 7285934589 AJH-002785

★ కమ్మ /29y / 5'4" / MS (IT) S.W.E,H1B, 100K P/A ★ 31y / 5'5" / Fair / MS (CS) S.W.E. / H1B, (1-40) 123K P/A U.S.A /కమ్మ వరుడు కావలెను. ఫోన్ : 8019658575 AJH-002905

★ రజక / CA / C. Govt. Asst. మేనేజర్ / మిథాని / మంచి జీతము / 5'4" ఎత్తు / 25 సం.ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 6305007091 AJH-15423

★ SC మాల / M.Tech, NIT / Govt. Asst. ఇంజినీర్ / TSPDCL /మంచి జీతము / 5'4" ఎత్తు / 27 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8897389698 AJH-15423

★ యాదవ / B.Tech, / C.Govt. Jr. ఇంజినీర్ / రైల్వే / మంచి జీతము / 5'5" ఎత్తు / 26 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9618579861 AJH-15423

★ 2వ పెళ్ళి / కుల ప్రసక్తి లేదు / B.A, M.Com.,Govt. బ్యాంక్ ఆఫీసర్ / కెనరా బ్యాంక్ / 5'3" ఎత్తు / 31 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9963757612 AJH-15423

★ రెడ్డి 2nd మ్యారేజ్ / కుల ఆస్తి పట్టింపు లేదు / వయస్సు:30, H:5.4 / సొంత బిజినెస్, అందమైన వధువుకి వరుడు కావలెను. 1st / 2nd అన్ని కులాలు & వయస్సుల వారికి సంబంధాలు కలవు. ఫోన్ : 8143011223 AJH-15424

★ 2వ పెళ్ళి: 44 Yrs. ఎంప్లాయి, పిల్లలు లేని, సొంత ఆస్తి గల వధువుకి వరుడు కావలెను. పిల్లలున్నా 60y వరకు OK. ఫోన్: 9848023736 AJH-15424

★ రెడ్డి విడో / కుల, ఆస్తి ప్రసక్తి లేదు. /AGE:35 / Qly:B.Com / Pvt. Job గల అందమైన వధువుకి వరుడు కావలెను. All Caste Marraiges Available. ఫోన్: 8121347478 AJH-15424

★ కుల పట్టింపు లేదు / విడో / 50 Yrs / Hyd / Govt. Job / మంచి జీతము, సొంత ఇల్లు / ఎకరాల ల్యాండ్స్, ఆస్తులు గల అందమైన వధువుకి వరుడు కావలెను. ఫోన్: 7093142660 AJH-15424

★ రెడ్డి / విడో / 35 Y / 5.3h / డిగ్రీ సొంత ఇల్లు, పొలం కలిగి పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను (ఆస్తి కుల పట్టింపు లేదు) మీ ఫోటోలు వాట్సాప్‌లో పంపించండి. ఫోన్: 9885463158 AJH-15424

★ రెడ్డి 2nd మ్యారేజ్ / (కుల/ఆస్తి) పట్టింపు లేదు. 32 Y / B.Com, Own Business & Lands వధువుకి వరుడు కావలెను. అన్ని వయస్సుల వారికి 1వ, 2వ సంబంధాలు కలవు. ఫోన్: 9030062353 AJH-15424

★ రెండో పెళ్ళి, విడో, 50Yrs, Hyd ఫ్యామిలీ పెన్షనర్ / Own House (Rents) Well Settled ఏ బాదరబందీలేని అందమైన వధువుకి FC/BC వరుడు కావలెను. ఫోన్: 8519803423 AJH-15424

★ కాపు / విడో/ Govt. 2nd మ్యారేజ్ / కుల, ఆస్తి పట్టింపు లేదు / వయస్సు: 45, కలర్: తెలుపు / సొంత వ్యాపారము కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. ఫోన్: 9676896226 AJH-003014

★ కుల / ఆస్తి / వయస్సు పట్టింపు లేదు / Govt. Job. Age: 43 yrs / Good Salary / ఏ బాధరబందీలేని ప్రభుత్వ ఉద్యోగికి ప్రాధాన్యం. తిరుపతి / నెల్లూరు / చిత్తూరు / అన్నమయ్య జిల్లా లకు ప్రాధాన్యత. ఫోన్ నం.8500291151 / DIRECT - NO BROKERS/ 8500291151 AJH-003014

★ బ్రాహ్మణ / 40yrs / లేట్ మ్యారేజ్ / QUA: DEGREE / PVT. EMPLOYEE, GOOD SALARY / ఫాదర్ మదర్ లేట్. 2ND మ్యారేజ్ ALSO OK. పౌరోహితం ALSO OK. వరుడు కావలెను. ఫోన్:9347422789 AJH-003015

★ బ్రాహ్మణ / 27/5'4"/ QUA: 10TH CLASS / OWN TAILORING / BUSINESS / 2ND మ్యారేజ్ ALSO OK. పౌరోహితం ALSO OK. శాఖ పట్టింపు లేదు వరుడు కావలెను. ఫోన్: 9550685714 AJH-003015

★ కుల పట్టింపు లేదు / 42y/Widow / Telangana/ Warangal, Hyderabad / Govt. Employee / Own House & Lands / పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8374476725 AJH-003015

★ కుల ఆస్తి ప్రసక్తి లేదు / Widow / Andhra / 48y / Family Pensioner / Own Business / One Girl settled / Own House / Agriculture Lands అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9581155315 AJH-003015

★ కుల పట్టింపు లేదు / 55y / Widow / Andhra / Railway Employee / సొంత ఇల్లు / పొలాలు / మంచి జీతం / తిరుపతి, కడప, నెల్లూరు, అనంతపూర్ వారికి ప్రాధాన్యత. వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9989350417 AJH-003013

★ కుల పట్టింపు లేదు / 45y / Widow / Andhra / Govt. Job / Good Salary / Own House / పిల్లలు లేరు / వయసు ప్రసక్తి లేదు / వధువుకు వరుడు కావలెను. (Hyd Ok) / డైరెక్ట్ మీటింగ్ పెట్టబడును. ఫోన్: 7075948409 AJH-003013

★ మున్నూరు కాపు / 26 / డిగ్రీ / 5'3" / సొంత ఇల్లు / ఫాదర్ వ్యవసాయం / బ్రదర్ మ్యారీడ్ / అమ్మాయికి వరుడు కావలెను. ఫోన్: 9100579008 AJH-003013

★ FC / కుల పట్టింపు లేదు / విడో / పొలం / ఇల్లు / ఎలాంటి బాదరబందీలేని వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9985020249 AJH-003013

★ కుల పట్టింపు లేదు / విడో / 57 Y / Govt. HM / రెంట్స్ / లాండ్స్ / మంచి ప్రాపర్టీ గల వధువుకి వరుడు కావలెను. సంప్ర. 8309914671 AJB-826

వధువు కావలెను



★ కుల పట్టింపు లేదు / 32y / రెండవ పెళ్ళి / మగ్గం వర్క్ (ధర్మవరం) వరునికి మొదటి / రెండవ వధువు కావలెను. నో బ్రోకర్స్. డైరెక్ట్- 9885813668 AJH-003016

★ బ్రాహ్మణ, వైదీకి, Dowry ప్రసక్తి లేని, Senior Citizen, Divorcee, Educated, 5 1/2Ft. పొడుగు గల Fair వరునికి ఇంటరెస్ట్ ఉన్న బ్రాహ్మణ వధువు, పిల్లలు ఉన్న Widow అయినా పరవాలేదు. SMS ద్వారా Direct గా సంప్రదించవలెను. No Brokers. Ph: 9398156204 AJH-15425

★ బెస్త, గంగపుత్ర / B.Tech / C. Govt. Asst. మేనేజర్ / SBI బ్యాంక్ / మంచి జీతము / 5'10" ఎత్తు / 28 సం.ల అందమైన వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 9618007652 AJH-15423

★ విశ్వబ్రాహ్మణ / B.Tech / Govt. Asst. ఇంజనీర్ / RWS / మంచి జీతము / 6' ఎత్తు / 29 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 6305007091 AJH-15423

★ కుమ్మరి / B.Tech / C.Govt. ఇన్స్‌పెక్టర్ / పోస్టల్ Dept / మంచి జీతము / 5'10" ఎత్తు / 28 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 9618008271 AJH-15423

★ కుల పట్టింపు లేదు / 35y / ప్రైవేట్ జాబ్ చేయుచున్న వరుడికి 1వ, 2వ / పిల్లలున్నా పర్వాలేదు / కీడరహితమైన / ఎలాంటి బాదరబందీలేని సాంప్రదాయ కుటుంబానికి చెందిన వధువు కావలెను. నో బ్రోకర్స్, డైరెక్ట్ : 9052882957 AJH-002905

★ పద్మశాలి / B.Tech, NIT / Govt. జాబ్ / కస్టమ్స్ ఆఫీసర్ / మంచి జీతము / 6' ఎత్తు / 30 సం.ల వరుడికి తగిన అందమైన వధువు కావలెను. ఫోన్: 8790689274 AJH-15423

★ కమ్మ / 2వ పెళ్ళి /కుల ప్రసక్తి లేదు/ B.Tech / SWE / కాగ్నిజెంట్ / ఏకైక కుమారుడు / మంచి జీతము / 5'8" ఎత్తు / 40 సం.ల పిల్లలు లేని వరుడికి వధువు కావలెను. ఫోన్: 9963757612 AJH-15423

★ వడ్డెర / కట్నం ప్రసక్తి లేదు/ B.Tech / C. Govt. / స్కేల్-2 ఆఫీసర్ / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / మంచి జీతము / 5'11" ఎత్తు / 29 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 9618579861 AJH-15423

★ SC మాదిగ / ఏకైక కుమారుడు/ M.Tech, ITI / C. Govt. డిజైనింగ్ ఇంజనీర్ / హిందూ ఏరోనాటికల్ / మంచి జీతము / 5'8" ఎత్తు / 28 సం.ల వరుడికి అందమైన వధువు కావలెను. ఫోన్: 8897389698 AJH-15423

★ గౌడ / B.Tech, / Govt. జాబ్ / Asst. ఇంజనీర్ / జెన్‌కో / మంచి జీతము / 5'10" ఎత్తు / 30 సం.ల వరుడికి అందమైన వధువు కావలెను. ఫోన్: 7032058965 AJH-15423

★ 2వ పెళ్ళి / బ్రాహ్మణ / 52y, Crop. కాలేజి లెక్చరర్ / మంచి జీతం / వెల్ సెటిల్డ్ వరునికి వధువు కావలెను. ఫోన్: 9848023736 AJH-15424

★ యాదవ / కురమ / 30/ MBBS. PG / 5.10 / M.Tech I.I.T / 5.7 / 40L, PA / 30 / 5.10 / MS USA /100K, Guntur, 30 / 5.8 / MDS, Guntur. సంప్ర: 9849306274 AJG-204447

★ బలిజ / 35yrs, డిగ్రీ, జాబ్ - కంప్యూటర్ ఆపరేటర్ @ మెడికల్ ఏజెన్సీ, కరీంనగర్‌లో స్వంత గృహం ఉన్న అబ్బాయికి తగిన వధువు కావలెను. డైరెక్ట్ కాంటాక్ట్ : 9440378427 AJH-003014

★ కుల పట్టింపు లేదు / SC MALA / 50y / 5'7"/ MA / DME / CENTRAL GOVT EMPLOYEE లీగల్ డైవర్స్ వరుడికి 40 నుంచి 48 లోపు EMPLOYEE OR UNEMPLOYEE వధువు కావలెను. సంప్ర. : 7382130246 AJH-003014

★ వైశ్య డైవర్సీ :వయస్సు 56, పిల్లలు లేరు, ఒంటరి మంచి సంపాదన కలిగిన వరునికి వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు, నోబ్రోకర్స్ డైరెక్ట్ సంప్ర: 73862 13167 AJG-2012

★ కోమట్ల అమ్మాయి కావలెను. 1వ, కోమట్ల అబ్బాయి, 36, M.Sc., M.Ed., పార్ట్‌టైమ్ జూ.డి. కాలేజి, లెక్చరర్, వ్యవసాయం, నల్లగొండ సెల్: 9121325068 AJY_223977

కళ్యాణ వేదిక

★ లక్ష్మీ మ్యారేజ్ బ్యూరో / కేవలం చౌదరి కులస్తులకు మాత్రమే. పెళ్ళి సంబంధాలు చూడబడును. ప్రొ. జాస్తి పైదారావు. ఫోన్ : 9182731506 / 9705588313 AJH-002905

★ Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE / Govt / Doctors / MNC / Matches / Late & 2nd Matches కై సంప్ర: Ph: 9704656103 / 9533608887 (Whatsapp) AJH-003016

★ బ్రాహ్మణ వధూవరుల స్వయంవరం Free Register 13/April 2025న / Kamalanagar Welfare Office, ECIL, Hyd. Ph: 9704656103 / 9533608887 Whatsapp No. AJH-003016

★ కమ్మ చౌదరి మ్యారేజెస్ /సైరేంజ్/ హైస్టడీస్ / Engineers & Doctors / ఇండియా మరియు అబ్రాడ్, లేట్, 1st & 2nd సంప్ర:9394002999, Mail:amaravatimetri25@gmail.com AJH-003017

★ సెకండ్ మ్యారేజ్ లకు మాత్రమే. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 9885144375 AJH-003017

★ "MSR మ్యారేజ్ బ్యూరో" / USA సంబంధాలు / IT, డాక్టర్స్ మరియు సీనియర్ సిటిజెన్స్ కోసం సంబంధాలు కలవు. స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్. 9247976631 AJH-002905

★ మాదిగ వివాహ పరిచయ వేదిక, ఆదివారం తేది:9/2/2025, స్థలం: సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 2pm to 6pm హైదరాబాద్. ఫోన్: 9347046175 AJH-002785

★ కుందూరు రమేష్ రెడ్డి ఉచిత వివాహ పరిచయ వేదిక. రెడ్డి కులస్తులకు ఉచితంగా దేశీ/విదేశీ, మొదటి/రెండవ వివాహ సంబంధాలు కుదుర్చబడును. సంప్ర: 8247814207, హన్మకొండ. AJW-27771

★ గత 23 సం॥రాల నుండి అన్ని కులముల వారి సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, గ్రూప్ ఆఫీసర్స్, అబ్రాడ్, VIP వారికి 1వ, 2వ పెళ్లి సంబంధాలు త్వరగా కుదుర్చబడును. సంప్ర: తోట రవినాయుడు, మధుస్మృతి మ్యారేజెస్, ఒంగోలు. సెల్ 93921 92193 AJO-211224

★ అన్ని కులాల వారికి, గవర్నమెంట్, ప్రవేటు, రిటైర్‌మెంట్ అయినవారికి సెకండ్ మ్యారేజ్ సంబంధాలు చూడబడును. సెల్: 7794911019 AJD 207866

గమనిక

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. మీరు జరిపే లావాదేవీలకు ఆంధ్రజ్యోతి పత్రిక బాధ్యత వహించదు.
కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగినసంబంధాన్ని నిర్ణయించుకోండి.

తలంబ్రాలు ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
9985921380, 9985921386, 9703618806.

V.I.P MATRIMONY
ONLY FOR KAMMA'S
కమ్మ వారి వివాహ సంబంధాలకై ప్రత్యేకముగా నడుపబడుచున్న సంస్థ
8143538383

వధువు కావలెను

★ కమ్మ (DOCTOR): 27 6'1" V.FAIR MD(GM) HYD. 200Cr. ★ 26 5'10" MS (ORTHO) 500Cr. ★ 8143538383

★ కమ్మ (DOCTOR): 28 5'11" MD(DERMA) 600Cr. Seeks Doctor / Engg. Well Settled Business Family Bride ★ 8143538383

★ కమ్మ (USA): 28 5'8" MS $220K 50 Cr. ★ 26 5'11" MS $250K 70 Cr. ★ 8143538383

★ కమ్మ (USA): 26 6'2" V.FAIR MS. Ph.D, $150K 100Cr. Seeks INDIA / USA Bride from Good Family ★ 8143538383

★ కమ్మ (AUS): 27 6'2" MS $150K P.R. 40Cr. ★ 28 5'11" MS $200K CITIZEN 30Cr. ★ 8143538383

★ కమ్మ (INDIA) : 27 6" IIT IIM 50LPA 75 Cr. Seeks Merit Girl From Good Family ★ 8143538383

★ కమ్మ (INDIA): 28 6'2" BE (Bits) IIM 66LPA 20 Cr. Seeks well settled Bride with Good Looking ★ 8143538383

★ కమ్మ (BUSINESS): 25 5'10" MS BUSINESS 500Cr. Hyd Seeks V-Fair Bride From Well Settled Family ★ 8143538383

★ కమ్మ (BUSINESS): 26 5'11" BS (USA) BUSINESS HYD 300Cr. Seeks V.Fair Girl with Settled Family ★ 8143538383

★ కమ్మ (DIVORCE): 26 6'1" MBA BUSINESS 200Cr. Own Pharma Industry Hyd. Seeks 1st/2nd Bride From Good Family. ★ 8143538383

వరుడు కావలెను

★ కమ్మ (INDIA): 24 5'5" V.FAIR MBA (IIM) 52LPA 50Cr. ★ 26 5'6" V.FAIR CA 30 LPA 20Cr. ★ 8143538383

★ కమ్మ (INDIA): 23 5'4" V.FAIR BE (IIT) 45LPA 30Cr. ★ 25 5'7" V.FAIR M.Tech 26LPA 50Cr. ★ 8143538383

★ కమ్మ (BUSINESS): 23 5'5" V.FAIR 5'6" MBA BUSINESS Family Hyd 700Cr. Seeks Well Settled Business Boy ★ 8143538383

★ కమ్మ (BUSINESS): 25 5'4" V.FAIR M.Sc BUSINESS 500 Cr. Seeks Well Settled Boy Job Business ★ 8143538383

★ కమ్మ (BUSINESS): 26 5'3" V.FAIR MS BUSINESS 500 Cr. Seeks Only Business Family Boy. ★ 8143538383

★ కమ్మ (USA): 24 5'6" V.FAIR BE(IIT), MS $220K 70Cr. ★ 25 5'4" V.FAIR BE(Bits), MS $195K 50Cr. ★ 8143538383

★ కమ్మ (USA): 23 5'7" V.FAIR Green Card BS $140K 200Cr. ★ 26 5'8" CITIZEN (US) $100K 100Cr. ★ 8143538383

★ కమ్మ (USA): 24 5'7" MS $100K 100Cr. ★ 23 5'5" MS $120K 8Cr. ★ 8143538383

★ కమ్మ (USA): 23 5'4" MS, BE (NIT) $180K 150Cr. ★ 25 5'8" V.FAIR MS $100K 100Cr. ★ 8143538383

★ కమ్మ (DIVORCE): 24 5'6" V.FIAR IIT MS $220K 40Cr. ★ 26 5'8" V.FAIR BE, MBA 100 Cr. ★ 8143538383

పర్వతనేని (కమ్మ) వివాహ వేదిక
Regd. No. AP-06-17-001-02477065
పర్వతనేని రామబ్రహ్మం, VJA 9849350056 పర్వతనేని శ్రీకాంత్, HYD 8886664567
గత 30 సం॥లుగా దేశ విదేశీ వధూవరులకు మొదటి & రెండవ (డైవోర్స్) పెళ్ళి సంబంధాలు కుదుర్చుతున్న అగ్రగామి సంస్థ

వధువు కావలెను

కమ్మ: 29 5'10 BE 80L 2cr; 29 5'9 BE 43L 2.5cr; 28 5'10 BE 40L 8cr; 27 5'8 ME 32L 4cr; 28 5'11 BE 20L 2cr; 29 5'7 MS 14L 4cr;

కమ్మ: 32 5'11 MS 18L 5cr; 30 5'9 MBA swe 16.5L 2cr; 29 6' BE 10L 5cr; 34 5'8 MS 24L 5cr; 31 6' BE 16L 6cr; 27 6'1 MS 40L 1.5cr.

కమ్మ: 29 6'2 BE 14L 5cr; 30 5'11 BE 12L(Central..Govt) 2cr; 34 5'8 BE 7L 8cr; 28 5'9 BE 30L 5cr; 29 5'10 cinemato 12L 15cr.

కమ్మ: 34 5'8 BE 30L 4cr; 26 5'6 BE 25L 3cr; 34 5'9 BE 75L 6 cr; 27 5'11 Architecture 12L 5cr; 33 BE 33L 8cr; 27 5'10 BE 15cr.

కమ్మ: 29 5'9 BE 15L 9cr;28 5'9 BE 13L 35cr; 28 5'10 BE 50L 30cr; 27 5'8 ME 3L 50cr; 28 5'9 CA 6L 40cr; 35 5'9 BBA 30L 18cr.

కమ్మ: 32 5'6 CA 16L 50cr;27 5'9 BE 7cr 100cr; 32 6'MS 25L 30cr; 31 6'2 ME 12L 30cr; 35 5'8 MS 8L 13cr; 31 5'10 LLB 60L 60cr;

కమ్మ: 35 5'11 BE 35L 15cr; 35 5'10 BE 24L 5cr; 36 6'1 MS 20L 10 Cr; 31 6' BE 12 20cr; 35 5'9 MS 4cr; 35 5'6ME 20L 2cr;31 5'9 BE 28L 1cr.

కమ్మ: 30 5'9 CA 50L 10cr; 32 6' CA 25L 2cr; 32 5'10 MS 25L 70 Cr; 37 5'8 MBA 50L 40cr; 39 5'11 MCA 32L 5cr; 35 5'8 MCA 10cr;

కమ్మ: 31 5'10 MS $120K 6cr; 28 5'10 MS $80K 40cr; 31 5'9MS $110K 20cr; 30 5'6 MS 1L(Dollar) Austr 12cr;31 5'6 MS $110K 3cr;

కమ్మ: 35 5'10 MS $110K 4cr; 33 6' MS $135K 5cr;36 6'0 MS $ 120K 5cr; 32 5'10 MS 40L 25cr Austra; 28 6'1 MS $150K 60cr;

కమ్మ: 28 5'10 MS $100K 10cr; 31 5'7 MS $115K 5cr; 29 6'1 MS $125K 20cr; 33 5'10 MS $140K 4cr; 30 5'10 MBA pilot (Canada) 10cr;

కమ్మ: 35 5'7 MS $100K 20cr; 29 5'11 MS $130K 8cr; 29 5'9 MS $110K 6cr; 29 6' MS $300K 30cr (Citizen); 29 6'3 MS $120K 3cr;

కమ్మ: 30 6'2 MS $135K 10cr; 32 5'7 MS $130K 30cr; 28 6'0 MS $317K 10cr; 28 5'11 MS $100K 20cr; 30 5'9 MS $130K 15cr;

కమ్మ: 29 5'11 MS (Canada) $ 200K 5cr; 32 6'1 MS $150K 4cr; 27 5'11 MS $100K 10cr; 31 6'2 Doctor psychiatry (Citizen) 25cr; Grooms:35 5'8 MS $110K 10 Cr;

కమ్మ: 35 5'9 MS $115K 10cr; 29 6' MS $200K 8cr; 33 5'11 MS $120 K 4cr; 29 5'8 MS $152K 4cr;

కమ్మ: 31 5'10 MS $150K 10cr; 32 6'2 BE (Qatar) 14L 4cr; 32 5'11 MS $180K 30cr; 29 5'9 MS Australia 30L 10cr;

కమ్మ: 29 5'11 MS 7cr $65 AUD; 29 6'1 Cardiology $68K 25cr; 29 6'MS $135K 6cr;29 6'2 IT (Canada) $ 95K, 8cr;

కమ్మ: 31 6' MS $105K 10cr; 29 5'11 MS $150K 10cr; 32 5'10 MS$160K 60cr; 32 5'10 MS $130 K 4cr; 33 6'MS $100K(citi) 10cr;

Divorce: 28 6'2 MA 70L 50cr; 33 5'10 MS $300K 10cr; 39 5'11 MS 36L 8cr; 43 5'10 doctor 24L 8cr; 41 5'11 B.com 30L 25cr;

Divorce: 36 6'1 MS $115K 2½ Cr; 32 6' MS 10L 4cr; 35 6'BE $120K 5cr; 36 6' Arch $150K 30cr; 32 6'2 MS 24L 50cr;

వరుడు కావలెను

కమ్మ: 27 BE 5'6 40L 1cr; 27 5'7 BE 18L 2cr; 31 5'1 BE 25L 4 cr; 29 5'6 BE 7L 10cr; 28 5'4 28 5'5 BE 8L 5cr; 25 5'2 BE 5L 2cr;

కమ్మ: 25 5'10 BE 7L 2cr; 30 5'5 BE 5L 3cr; 30 5'6 BE 3cr; 35 5'9 BE 18L 3cr; 25 5'7 BE 5L 2 cr; 30 5'4 BE 7.5L 1.5cr;

కమ్మ: 25 5'4 BE 70L 9cr; 30 5'4 BE 12L 5cr; 24 5'2 BE 7L 3cr; 20 5'7 BE 5cr; 27 5'4 BE 35L 7cr; 29 5'6 MS 10cr; 24 5'4 BA 5cr;

కమ్మ: 25 5'5 Msc 8L 5cr;27 BE 24L 20cr; 25 5'9 BE 30L 6cr; 24 5'5 BBA 6L 5cr; 30 5'4 ME 18.5L 7cr; 31 5'3 BE 20L 1cr;

కమ్మ: 29 5'7 BE 7cr; 27 5'5 MS 30cr; 27 5'3 BE 40cr; 30 5'9 10cr; 25 5'8 BE 40cr; 27 5'5 ME 25cr; 27 5'3 BE 18L 10cr;

కమ్మ: 26 5'10 BE 7L 15cr;32 5'4 ME 12L 5cr; 34 5'6 BE 30L 2.5cr; 30 5'4 BE 20cr; 28 5'3 MBA 10cr; 30 5'8 BE 12L 7cr;

కమ్మ: 32 5'3 BE 15L 10cr; 30 30 5'2 MS 60cr; 31 5'7 Msc 10L 10cr; 27 5'5 BE 12L 12cr; 32 5'6 BE 8L 10cr; 28 5'4 MS 18L 10cr;

కమ్మ: 32 5'7 BE 10L 2cr; 285' BE 8cr; 30 5'4 MS 30cr; 26 5'5BE 5L 3cr; 28 5'7 BE 13.5L 3cr; 27 5'7 ½ 7L 3cr; 28 5'2 BE 28L 3cr.

కమ్మ: 28 5'5 MS $100K 5cr; 26 5'2 Msc (UK) 4cr; 30 5'8 MS $110 K 5cr; 26 5'6 MS $110K 10cr; 29 5'9 MBA London 5cr;

కమ్మ: 29 5'10 MS $126K 5cr; 32 5'4 MS $180K 6cr; 30 5'MS Pune 3.5cr; 32 5'7 MS $110K 6cr; 32 5'4 Dental Doctor $285K 5cr;

కమ్మ: 26 5'7 BBM(US) 11cr; 30 5'4 MS $139K 4cr; 32 5'4½MS 10cr; 27 5'9 BE 7L 4cr; 27 5'8 MS $130K 10cr; 31 5'4 MS $100K 2cr;

కమ్మ: 27 5'4 MS 50cr; 26 5'4 MS $10K 2cr; 30 5'6 MS $150K 40 cr; 30 5'5 MS 10cr; 28 5'3 $124K MS 20cr; 30 5'6 MS $160K 30cr;

కమ్మ: 32 5'5 ms$140k 50CR; 30 5'5 MS(Health Infor) 25cr; 29 5'4 Ms $150K 10cr; 28 5'4 MS 70K austr 2cr; 34 5'8 MS $120K 1cr;

కమ్మ: 32 5'3 MS $155K 5cr; 30 5'4 MS $145K 2cr; 28 5'4 MS 10cr; 32 5'3 MS $100K 2cr; 26 5'7 MS $100K 2cr; 27 5'2 MS(Austr) 5cr;

Doctors: 026 5'3 BHMS 5cr; 26 5'9 OBG 10cr; 28 5'7 MD Radiology 12 Cr; 28 5'2½ M.pharm 20cr; 30 5'4 MBBS 3cr; 31 5'8 Msc 1cr;

Doctors: 30 5'0 MD 15cr; 26 5'5 IMR (Citizen) 25cr; 31 5'8 Derm 18L 10cr; 31 5'6 Gen.Medi 18L 7cr; 27 5'5 Anesthesia 5cr;

Doctors: 27 5'5 Anesthesia 5cr; 25 5'4 OBG 20cr; 31 5'6 Deremt 50cr; 35 5'6 Ophthalmology 35L 10cr; 32 5'10 MBBS 24L 10cr;

Doctors: 27 5'5 MBBS 10cr; 29 5'2 OBG 5cr; 30 5'4 MBBS 35cr; 29 5'7 MBBS 12L 5cr; 29 5'6 Gen. Surg 10cr; 29 5'7 Gen. Med 20cr;

Divorce: 37 5'4½ Gynec 15cr; 35 5'5 MS $165K 9cr; 31 5'3 BE$140K 100cr; 30 5'7 BE $100K10cr; 27 5'7 Msc12L 3cr;

Divorce: 32 5'4 Radiology 40cr; 35 52 PGDM 20cr; 37 5'8 $125K 10cr; 35 5'7 MS $140K 10cr; 35 5'7 BE 5L 15cr; 36 5'2 ME 10L 6cr;

శ్రీ శ్రీరస్తు శుభమస్తు మ్యారేజ్ బ్యూరో
(కమ్మాస్ & చౌదరీస్)
సి. ప్రభాకర్: 9100404026/9866619191
ప్రొఫైల్స్: డాక్టర్స్ / సాఫ్ట్‌వేర్స్ / బిజినెస్ / గవర్నమెంట్ / సివిల్స్ / B.Tech / M.Tech/ MBA / MCA / MS / ఇండియా & అబ్రాడ్ 1వ, 2వ సంబంధాలు కలవు.

వధువు కావలెను

★ కమ్మ డాక్టర్ : 1991 / 5'10" / DM Oncology / 200 Cr. Share Property / well settled family గల వరుడికి Good Looking డాక్టర్ or సాఫ్ట్‌వేర్ వధువు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ : 1994 / 6'1" / MS UK / 1000 Cr. ప్రాపర్టీ గల వరుడికి well settled వధువు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ USA : 1993 / 5'10" / MS ENGG / HIB/ 50 Cr. ప్రాపర్టీ గల వరుడికి USA or India వధువు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1995 / 6'1" / MBA / 1000 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1991 / 5'10" / IPS/ 100 Cr. ప్రాపర్టీ గల వరుడికి well settled వధువు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1997 / 5'11" / MD/ General Medicine / 200 Cr. ప్రాపర్టీ గల వరుడికి Doctor or Business వధువు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ USA : 1994 / 5'11" / MS Engg/ US Citizen / Only Son / 25 Cr. Property గల వరుడికి USA లో ఉన్న వధువు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ : 1989 / 6 Feet / B.Tech / Own Business / 50 Crs. Share Property గల వరుడికి Software (or) Doctor వధువు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ డాక్టర్ : 1993 / 5'10" /MS Orthopaedics / 25 Crs. Share Property గల వరుడికి డాక్టర్స్ (or) సాఫ్ట్‌వేర్ వధువు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ : 1995 / 5'10" /M.Tech / Only Son / Builder / 250 Cr. Property/ Well settled గల వరుడికి Good Looking వధువు కావలెను. సంప్ర: 9866619191

వరుడు కావలెను

★ కమ్మ : 1995 / 5'7" / B.Tech / MS / Business Family / 70 Cr. Share Property గల వధువుకి Well settled family / ఇండియా (or) USA లో ఉన్న వరుడు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ USA : 1997 / 5'6" / MS Engg/ 100 Cr. Property గల వధువుకి USA (or) India Well Settled వరుడు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1996 / 5'5" / MBA / 100 Cr. Property గల వధువుకి Business (or) Job Well Settled వరుడు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1997 / 5'7" / LLB / 150 Cr. గల వధువుకి Well Settled వరుడు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1996 / 5'5" / MD Dermotology / 100 Cr. ప్రాపర్టీ గల వధువుకి డాక్టర్స్ Or Business వరుడు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1993 / 5'7" / MBA / 80 Cr. ప్రాపర్టీ గల వధువుకి Business or Job వరుడు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ డాక్టర్ : 1997 / 5'7" / MD General Medicine / 20 Cr. Share Property గల వధువుకి MD / MS / DM / MCH డాక్టర్ వరుడు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ డాక్టర్ : 1995 / 5'7" / DM Neurology / 5 Cr. Share Property గల వధువుకి డాక్టర్ వరుడు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ USA : 1996 / 5'4" / B.Tech IIT MBA job in USA / 10 Cr. Property గల వధువుకి USA లో ఉన్న వరుడు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ USA : 1993 / 5'3" / MS Engg / H1B VISA / 50 Crs Property గల వధువుకి USA లో ఉన్న Good Looking వరుడు కావలెను. సంప్ర: 9866619191

శారద వివాహ వేదిక
Mail: saradamatrimony1@gmail.com, website: www.saradaram.com
EXCLUSIVE CHOWDARY COMMUNITY
Hyderabad. Phone: 9849413031
కమ్మ ప్రత్యేకం

వధువు కావలెను

★ కమ్మ ప్రత్యేకం :(USAరెండో పెళ్ళి): 50 Cr USA Doctor 35 / 15 Cr USA Green Card 40 / B.Tech MS 40 Cr / 15 Cr Doctor Canada / 35 B.Tech MS / 45 B.Tech MS USA / 48 B.Tech MS / 38 B.Tech MS / 32 B.Tech MS వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 20 Cr B.Tech MS / 26 IPS / 27Y 10Cr. / 26 MBA IRLAND వరునకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 30 Cr B.Tech 28 / 20 Cr B.Tech IIT 29 / 10 Cr B.Tech 35 / 50 Cr Business 32 / 40 Cr B.Tech MS 31 / 20 Cr B.Tech 25 వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 100 Cr B.Tech MS 26 / 70 Cr MBA 27 / 75 Cr. B.Tech MS USA Citizen వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం :(రెండో పెళ్ళి): 31 B.Tech IIT MS Business Hyderabad 20 Cr / 37 B.Tech 30 Cr Hyd / 40 B.Tech 15 Cr 38L PA Hyderabad / 50 Cr Business 40 Hyderabad / 15 Cr B.Tech 40 Hyderabad రెండో పెళ్ళి వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 40 B.Tech 15 Cr / 43 MSc 50 Cr / 10 Cr B.Tech 24L PA 39 / 15 Cr B.Tech MS 35 / 20 Cr B.Tech MS 33 / 50 Cr B.Tech 30 / 5 Cr B.Tech 29 / 20 Cr B.Tech MBA 25 వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 25 Cr. B.Tech 25 మరియు 50 Cr. B.Tech MS, SWEEDEN 75 Cr. B.Tech MS USA సిటిజెన్ 28 వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం Australia: 20 Cr B.Tech MS 29 PR / 5 Cr B.Tech MS 28 / 2 Cr B.Tech MS 32 / 3 Cr B.Tech MS 30 వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 1 Cr to 500 Cr 24 to 45 B.Tech / M.Tech / MS / CA / PG Doctors India / USA /ఆస్ట్రేలియా U.K. వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 500 Cr. MBBS MD 34 / 100 Cr MBBS MD 25 / 50 Cr MBBS MD Pediatrics / 20 Cr MBBS MD 30 / 15 Cr MBBS MD GS 31 / 20 Cr MBBS MD Pediatrics 29 / 10 Cr MBBS MD GM 35 / 20 Cr MBBS MD Ortho 34 / వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

వరుడు కావలెను

★ కమ్మ ప్రత్యేకం : 15Cr B.Tech 26 / 70Cr Architecture 30 / 50Cr B.Tech MS 25 / 20 Cr B.Tech 25 వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : రెండవ పెళ్ళి, 40 B.Tech MS Business in India / 20 Cr. 35 B.Tech Hyderabad / 25 Cr. 35 PG Doctor వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 50 Cr B Tech MS 29/30Cr B.Tech MS 27/100Cr B.Tech MS 29/20Cr B.Tech MS 28/40 Cr B.Tech MS 25 వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 25 B.Tech MS / 27 B.Tech MS / 29 B.Tech MS / 31 B.Tech MS / 33 B.Tech MS / 35 B.Tech MS వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 100 Cr. 37 / 70 Cr. 35 / 50 Cr. 39 / 20 Cr. 35 & 37 Doctors. రెండవ పెళ్లి వధువులకు సెటిల్డ్ వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 35 Cr. BDS,MBA 29 UK వధువుకు మరియు 30 Cr. B.Tech MS USA వధువులకు వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 10 Cr 25. B.arch, MS. UK. US/10Cr. BBA 28/ 29.BTech / MS / Amazon, 300k USA. అందమైన యూఎస్. UK. India. Well settled వధువులకి వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : USA డాక్టర్స్ 33 Cardiologist / 29 Neurology / 28 Internal Medicine వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 25Cr B.Tech MS / 27 / Job Hyd 30 Lacs PA / 35 Cr. BDS MS UK వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 30Cr B.Tech 28 / 20Cr B.Tech MBA 32 / 20Cr B.Tech 25 / 50Cr MBBS PG Doctor Hyderabad వధువులకు తగిన వరులు కావలెను. సంప్ర: శారద 9849413031

58 కిలోల గంజాయి స్వాధీనం



పట్టుబడిన గంజాయి, నిందితుడుతో సీఐ వరప్రసాద్, పోలీసులు

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): పొరుగు రాష్ట్రాలకు కారులో ఎగుమతి చేస్తున్న 58 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి. వర ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం జీకేవీధి జంక్షన్‌లో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ కారులో గంజాయి పట్టుబడిందన్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. గంజాయి ఎగుమతి చేస్తున్న డ్రైవర్, ప్రధాన నిందితుడు సీలేరుకు చెం దిన పెద్దపూడి చిన బాబుగా గుర్తించామన్నారు. అతనితోపాటూ మరో బాలుడు ప ట్టుబడినట్టు చెప్పారు. ఇద్దరిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్టు సీఐ తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు సైకిల్‌యాత్ర



పాడేరు చేరుకున్న తమిళనాడు యువకుడు సెల్వన్

పాడేరురూరల్, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ శాంతి ధ్యేయంగా సైకిల్‌పై ప్రపంచ యాత్ర చేస్తున్నట్టు తమిళనాడులోని కోయంబత్తూరుకు చెందిన ముత్తా సెల్వన్ తెలిపారు. 2021 డిసెంబరు 28న కోయంబత్తూరులో ప్రారంభించిన తన యాత్ర శనివారం పాడేరుకు చేరుకుంది. ఈ సందర్భంగా సెల్వన్‌కు స్థానిక ఎంపీడీవో ఎస్.డేవిడ్‌రాజు, ఏవో ఎ.మహేశ్వరరావు, కార్యాలయ సిబ్బందితో పాటు కాంట్రాక్టర్ ఎస్.నూకరాజు సాదర స్వాగతం పలికి ఆయనతో ముచ్చటించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలనాటడంపై అవగాహన కల్పిస్తున్నట్టు సెల్వన్ ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే సుమారు 5 లక్షల మొక్కలను నాటించినట్టు తెలిపాడు. 1,111 రోజుల్లో 34,200 కిలో మీటర్లు ప్రయాణం చేయడమే లక్ష్యమన్నారు.

చింతపల్లి ఏపీడీగా లాలం సీతయ్య



లాలం సీతయ్య

చింతపల్లి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక క్లస్టర్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా లాలం సీతయ్య నియమితులయ్యారు. క్లస్టర్ ఏపీడీ పోస్టు ఏడాది కాలంగా ఖాళీగావున్నది. దీంతో స్థానిక ఎస్ఎంఐ ఏఈఈ లోకేశ్ కుమారికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎస్ఎంఐ ఏఈఈ తనకు పనిభారం పెరిగిందని, ఏపీడీ విధుల్లో కొనసాగలేనని డ్వామా పీడీకి లేఖ ఇచ్చారు. దీంతో అనంతగిరి ఈఈవోఆర్‌డీ (పీఆర్)గా పనిచేస్తున్న లాలం సీతయ్యను చింతపల్లి క్లస్టర్ ఏపీడీగా కలెక్టర్ దినేశ్ కుమార్ నియమిస్తూ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈమేరకుబుధవారం పాడేరు డ్వామా కార్యాల యంలో ఆయన రిపోర్టు చేశారు. సోమవారం నుంచి చింతపల్లిలో అందుబాటులోఉంటానని ఆయన తెలిపారు.

వారపు సంతలో పోలీసుల విస్తృత తనిఖీలు

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో శనివారం జరిగిన వారపు సంతలో సీఆర్‌పీఎఫ్, ఏపీఎస్పీ పోలీసులు ఉదయం నుంచి సాయంత్ర ం వరకు విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల లగేజీలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. సంత ముగిసే వరకు నలుమూలల గస్తీ నిర్వహించారు. మారుమూల గ్రామాల వైపు రాకపోకలు సాగించే వాహనాలపై, వ్యక్తులపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టినట్టు సమాచారం.

'సూపర్ సిక్స్' అమలు తథ్యం'

పాడేరురూరల్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పి.రవికుమార్ అన్నారు. శనివారం ఆయన పాడేరు 274వ వార్డు ఐటీడీఏ రేకులకాలనీలో చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సారథ్యంలో ఎన్డీఏ కూటమి సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం డీఎస్సీ ద్వారా యువత జీవితాల్లో వెలుగులు నింపనున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేసిన వివిధ పథకాలను ఆయన వివరించారు. సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజల మన్ననలు

'వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం'

డుంబ్రిగుడ, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి ఏమి లేదని టీడీపీ మండల అధ్యక్షుడు సుబ్బారావు విమర్శించారు. శనివారం ఆయన ఆ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. పెదలబుడు పంచాయతీకి దత్తత తీసుకుని అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకే దక్కుతుందన్నారు గిరిజన సంప్రదాయలను తెలిపేలా రాష్ట్ర ప్రభుత్వం అరకు చలి ఉత్సవాలు నిర్వహిస్తుంటే వైసీపీ ప్రజా ప్రతినిధులు అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. ఐదేళ్లలో గ్రామాలు, పంచాయతీలు అభివృద్ధి మరిచిన ఆ ప్రజా ప్రతినిధులు ఉత్సవాలపై రాజకీయం చేయడం సరికాదన్నారు. గిరిజన చట్టాలపై నోరుమెదపడంలేదన్నారు. ఆరు నెలల కూటమి ప్రభుత్వ పాలనలో రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యానికి నిధులు కేటయించి పురోగతిని సాధిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి, నాయకులు సింహాద్రి, శంకర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కోలుకుంటున్న వైరస్ బాధితులు

- జిల్లా వైద్యాధికారి జమాల్ బాషా
- గిన్నెలకోటలో వైద్య శిబిరం తనిఖీ
- ముందు జాగ్రత్తగా ముగ్గురు చిన్నారులు పాడేరు జీజీహెచ్‌కు తరలింపు



చిన్నారులకు వేస్తున్న టీకాలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో జమాల్‌బాషా

పెదబయలు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): వైరస్ బారిన పడి చికిత్స పొందుతున్న చిన్నారులు పూర్తి ఆరోగ్యవంతులుగా కోలుకుంటున్నారని డీఎంహెచ్‌వో జమాల్ బాషా తెలిపారు. మండలంలోని రూడకోట పీహెచ్‌సీ పరిధి గిన్నెలకోట పంచాయతీలోని ఇనుపతీగల, లండులు గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలు ఆయన శనివారం తనిఖీ చేశారు. ఈ గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి వైరస్ బారిన పడి చికిత్స పొందుతున్న చిన్నారులతో మాట్లాడారు. అందుతున్న వైద్య సేవల తీరును అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీ పరిధిలో అన్ని గ్రామాల చిన్నారుల ఆరోగ్య పరిస్థితి వివరాలపై ఆరా తీసారు. లండులు గ్రామంలో వైరస్ సోకిన ఆనవాళ్లు కనిపించి ముగ్గురు చిన్నారులను ముందు జా గ్రత్తగా పాడేరు జీజీహెచ్‌కు తరలించారు. అలాగే వైద్యాధికారులు కిరణ్, సత్యారావు, శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో మూడు బృందాలుగా ఏర్పాటై పుట్టకోట, చెమగడ్డ, గబ్బర్లమామిడి, కొదంబంద, పిట్టలబొర్ర, తమలం, చింతగరువు, గిన్నెలకోట గ్రామాలలో 19 మంది చిన్నారులకు వైరస్ ప్రభావానికి గురి కాకుండా అడిషనల్‌గా ఎంఆర్ డోస్ టీకాలు వేశారు. గ్రామాల్లో మిగిలిన చిన్నారులకు టీకాలు వేయాలని ఎమ్‌హెచ్‌వోకు తెలిపారు. చిన్నారులు పూర్తిగా కోలుకునేవరకు వైద్య శిబిరాలు కొనసాగించాలన్నారు.

పాడేరు జీజీహెచ్‌లో కోలుకున్న 24 మంది చిన్నారులు

గిన్నెలకోట పంచాయతీలో వైరస్ బారిన పడిన చిన్నారులకు మెరుగైన వైద్యం కోసం జనవరి 26,27 తేదీల్లో పాడేరు జిల్లా ఆస్పత్రికి తలించిన 24 మంది పూర్తి ఆరోగ్య వంతులుగా కోలుకున్నారని డీఎమ్‌హెచ్‌వో జమాల్ బాషా ఈసందర్భంగా తెలిపారు. వారందరినీ ఆదివారం గ్రామానికి తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు.అలాగే విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ముగ్గురు చిన్నారులు కూడా కోలుకుంటున్నారని తెలిపారు. ఆస్పత్రుల్లో వారిని మెరుగైన వైద్య సేవలు, పౌష్టికాహారం అందిస్తున్నట్టు ఆయన చెప్పారు.

పక్కాగా పింఛన్ల పంపిణీ: కలెక్టర్



రవ్వలగుడలో పింఛన్ అందజేస్తున్న కలెక్టర్ దినేశ్‌కుమార్

అరకులోయ, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పింఛన్ల పంపిణీ పకడ్బందీగా చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని ఆర్.డుంబ్రిగుడ పంచాయతీలో లబ్ధిదారులకు పింఛన్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధుల ఇళ్లకు వెళ్లి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ల పంపిణీకి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. లబ్ధిదారుల సంతృప్తే లక్ష్యంగా పింఛన్ల పంపిణీ చేస్తున్నామన్నారు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు జిల్లాలో 83.5 శాతం పింఛన్లు పంపిణీ చేశామన్నారు. జిల్లాలో 1,23,361మంది పింఛనుదారులకుగాను సాయంత్రం 5గంటలకు 1,15,342 మందికి పింఛన్లు పంపిణీ చేశామన్నారు. మిగిలిన వారికి సోమవారం పంపిణీ చేస్తామన్నారు. కుటుంబంలో పింఛన్ తీసుకునే భర్త చనిపోతే వెంటనే అతని భార్యకు వితంతువు కేటగిరిలో పింఛన్ మంజూరు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. అలాగే, మూడు నెలల పింఛన్ మొత్తాన్నికలిపి ఇదే నెలలో అందిస్తున్నామన్నారు.

ప్రజలకు మేలు జరిగేలా కేంద్ర బడ్జెట్

బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్



పాడేరురూరల్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ మధ్యతరగతి ప్రజలకు మేలు చేసేలా ఉందని బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెనుమాక రవికుమార్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మహిళల పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేసిందన్నారు. ఎంఎస్ఎంఈలకు రూ. 5 కోట్ల నుంచి రూ. 10 కోట్లకు పెంచుతూ వాటి ద్వారా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం, సామాన్యులకు రూ. 12 లక్షల వరకు పన్ను మినహాయింపు హర్షించదగ్గ విషయమన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో ఆదివాసీలకు అన్యాయం

- సీపీఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్స

పాడేరురూరల్, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా గిరిజనులకు తీ వ్ర అన్యాయం జరిగిందని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స అన్నారు. వికసిత్ భారత్ అంటూ ప్రచారం చేసిన కేంద్ర ప్రభుత్వం గిరిజనులను మరింత పేదరికంలో నెట్టేవిధంగా బడ్జెట్ కేటాయించిందని విమర్శించారు. పీఎం జన్‌మన్ పథకంలో పీవీటీజీలకు ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు చెల్లించాలని కోరినాపట్టించుకోకపోవడం దారుణం అన్నారు. రూ. 50,65,345 కోట్ల బడ్జెట్‌లో దే గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగ బద్ధంగా 8 శాతం ప్రకారం గిరిజన సబ్ ప్లాన్‌కు రూ. 3,54,574 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం(2.36)శాతం రూ. 1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేశారన్నారు. ఉన్నత విద్యకు గత ఏడాది రూ. 240 కోట్లు కేటాయించగా ఈ ఏడాది కేవలం రూ. 2 కోట్లతో చేతులు దులుపుకుందన్నారు. గిరిజన యూనివర్సిటీల నిర్మాణాలకు ఒక్క రూపాయికూడా కేటాయించలేదన్నారు.

తూనికల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

- తూనికలు, కొలతలు డిప్యూటీ కంట్రోలర్ రవికుమార్



సంతలో ప్రైవేటు కొనుగోలు కేంద్రానికి పరిశీలిస్తున్న అధికారులు

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): వ్యాపారులు తూనికలు, కొలతల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తూనికలు, కొలతల డిప్యూటీ కంట్రోలర్ కె.టి. రవికుమార్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన వారపు సంతలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సంతలో ప్రైవేటు కొనుగోలు కేం ద్రాలలో కాటాలు, కొనుగోలు చేస్తున్న సరుకులు దుకాణాల్లో కాటాలను పరిశీలించారు. ముగ్గురు వ్యాపారులు తూకాల్లో చేస్తున్న మోసాలను అధికారులు గుర్తించారు. ఎలక్ట్రానిక్ కాటాపై 10 కేజీల గుండుని ఉంచి చూస్తే 9 కేజీలు చూపింది. తూకాల్లో మోసాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యాపారులకు జరిమానా వేసి, హెచ్చరించారు. మరి కొన్ని కాటాలకు సంబంధించి తూనికలకు ముద్రలు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏటా తూనికలకు ముద్రలు వేయించాలని సూచించారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ గిరిజన ఉత్పత్తుల గొనుగోలు సమయంతో వారికి ఎటువంటి నష్టపరిచినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యాపారులు తూకంలో చేతి వాటం చూపిస్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తూనికలు, కొలతల అసిస్టెంట్ కంట్రోలర్ బి.రామచంద్రయ్య, విశాఖపట్నం జిల్లా పరిశీలకులు వి.రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలు

- జి.మాడుగులలో 9.8 డిగ్రీలు తగ్గని చలి తీవ్రత



జిల్లా కేంద్రం పాడేరులో శనివారం ఉదయం పొగమంచు

పాడేరు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మన్యంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు స్థిరంగా కొనసాగుతున్నాయి. దీంతో శనివారం జి.మాడుగులలో 9.8 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కాగా జీకేవీధిలో 10.5, అరకులోయలో 11.1, చింతపల్లిలో 11.5, డుంబ్రిగుడలో 12.3, హుకుంపేటలో 12.5, పాడేరులో 12.6, పెదబయలులో 13.3, ముంచంగిపుట్టులో 14.0, అనంతగిరిలో 14.5, కొయ్యూరులో 15.4 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

తగ్గని చలి ప్రభావం

ఏజెన్సీలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు దిగజారుతుండడంతో చలి తీవ్రత పెరుగుతున్నది. దీంతో శనివారం ఉదయం తొమ్మిదిన్నర గంటల వరకు పొగమంచు దట్టంగా కమ్మేసింది. కేవలం మధ్యాహ్నం వేళల్లో మాత్రమే ఒక మోస్తరు ఎండ ప్రభావం ఉంటుందన్నది. అలాగే శీతల గాలులు సైతం వీస్తుండడంతో రాత్రి పగలు తేడా లేకుండా చలి తీవ్రత కొనసాగుతున్నది. దీంతో గిరిజనులు ఉన్ని దుస్తులు ధరిస్తూ, మంటలు వేసుకుంటూ చలి నుంచి ఉపశమనం పొందుతున్నారు.

గిరిజన ప్రాంతంలో కొమ్ముశనగ సాగు లాభదాయకం

- ఆర్ఏఆర్ఎస్ సీనియర్ శాస్త్రవేత్త బాలహుస్సేన్‌రెడ్డి

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): గిరిజన ప్రాంతంలో కొమ్ముశనగ సాగు లాభదాయకమని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి. బాల హుస్సేన్ రెడ్డి అన్నారు. శనివారం దామనాపల్లి, కొత్తపాలెం గ్రామాల్లో గిరిజన రైతులతో శాస్త్రవేత్తలు ప్రయోగాత్మకంగా సాగు చేయిస్తున్న కొమ్ముశనగ, పొద్దు తిరుగుడు పంటలను ఏవో మధుసూదనరావుతో కలిసి సీనియర్ శాస్త్రవేత్త పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన రైతులు రబీలో పంట పొలాలను ఖాళీగా విడిచిపెట్టకుండగా కొమ్ముశనగ, ప్రొద్దుతిరుగుడు సాగు చేసుకోవాలన్నారు. రైతులు ఈ సాగుపై ఆసక్తి పెంచుకుంటే రబీలోనూ ఈ పంట ద్వారా ఆదాయం పొందవచ్చునన్నారు.



దామనాపల్లిలో కొమ్ముశనగ పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త బాలహుస్సేన్ రెడ్డి

మధ్యాహ్న భోజనం మెనూపై ఎస్ఎస్ఏ పీవో అసంతృప్తి

పాడేరురూరల్, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని సుండ్రుపుట్టు, గుడివాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శనివారం జిల్లా సమగ్ర శిక్ష పీవో డాక్టర్.వి.అప్పలస్వామి నాయుడు సందర్శించారు. సుండ్రుపుట్టు పాఠశాల్లో మధ్యాహ్న భోజన పథకం అమలుతీరుపై అసహనం వ్యక్తం చేశారు. తొలుత విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాలు చేశారు. మెనూ ప్రకారం భోజనాలు అందించడంలేదని గుర్తించిన ఆయన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో స క్రమంగా పనిచేయని ఆర్వో ప్లాంట్ వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. కాలిబాటలో ఉన్న మోటారు సం బంధించిన విద్యుత్ వైరును విద్యార్థులకు అందనంత ఎత్తులో ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.

గైర్హాజరైన భవిత ఐఆర్పీలకు షోకాజ్ నోటీసుల జారీకి ఆదేశాలు

గుడివాడ ఎంపీపీ.స్కూల్‌ను సందర్శించిన ఆయన అక్కడి భవనాలను పరిశీలించారు. మనబడి-మనభవిష్యత్‌కు సంబంధించిన మెటీరియల్ తనిఖీ చేశారు. ప్రాంగణంలో ఉన్న భవిత సెంటర్‌ను సందర్శించారు. ఈ సమయంలో సెంటర్‌లో విద్యార్థులు, ఐఈఆర్‌పీలు ఒక్కరూ లేక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంటర్‌లో రికార్డులు పరిశీలించగా గత నెల 10వ తేదీ నుంచి నాయుడు అనే ఐఆర్పీ సంతకాలు లేకుండా గైర్హాజరు కావడం, ఫేషియల్ అటెండెన్స్ యాప్‌లో కూడా రిజిస్ట్రేషన్ కాలేదని గుర్తించిన ఆయన ఎంఈవోలపై ఆ గ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత ఐఈఆర్పీలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎంఈవోలకు ఆదేశించారు. ఈ సందర్శనలో జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్స్, ఎంఈవో, సీఆర్పీలు పాల్గొన్నారు.



సుండ్రుపుట్టు ఎంపీపీ స్కూల్లో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం తింటున్న ఎస్ఎస్ఏ పీవో అప్పలస్వామి నాయుడు

క్యాన్సర్ బాధితునికి దాతల సాయం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



క్యాన్సర్ బాధితునికి ఆర్థిక సహాయం అందచేస్తున్న జనసేన నేతలు

కొయ్యూరు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): తల్లితండ్రులను కోల్పోయి, ప్రాణాంతక వ్యాధి బారిన పడి తగిన వైద్య సేవలందక ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న మండలంలోని రాజేంద్రపాలెంకు చెందిన గోకిరి శ్యామ్ ప్రకాష్ (16) అనే బాలుడిని ఆదుకునేందుకు దాతలు ముందుకు వచ్చారు. నాలుగేళ్ల కిందట తండ్రి అనారోగ్య బారిన పడి మరణించగా తర్వాత తల్లి దూరమైంది. దీంతో అనాథగా మారిన శ్యామ్‌కు బ్లడ్ క్యాన్సర్ సోకి వరుసకు చినాన్న అయిన గోకిరి శ్రీను వద్ద తలదాచుకుంటున్నాడు. ఈ స్థితిలో ఆర్థిక సమస్యలతో వైద్య సేవలందక ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయాన్ని గత 22 వతేదీన 'ఆపన్నహస్తం కోసం ఎదురు చూపు' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన వార్తా కథనానికి దాతలు స్పందించారు. ఈ నేపథ్యంలో కొయ్యూరుకు చెందిన జనసేన మండల అధ్యక్షుడు గూడెపు లక్ష్మణ్, బూత్ కమిటీ చైర్మన్ సాగిన బుజ్జిబాబులతో కూడిన బృందం శనివారం బాధితుడిని పరామర్శి ఆర్థిక సహాయం అందించారు. అయ్యప్ప సేవా సంఘం తరఫున బాధితుడికి రూ. 5 వేలు అందచేశారు. బాలుని పరిస్థితి తెలుసుకున్న ఎస్.కోటకు చెందిన ఉపాధ్యాయుడు పీటా మల్లికాసులు రూ. 1000 ఫోన్‌పే ద్వారా అందజేశారు. ఈ నేపథ్యంలో దాతలకు బాధితుడితోపాటు ఆయన చిన్నాన్న శ్రీను తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. మరింత మంది సాయం అందించాలని వారు అభ్యర్థిస్తున్నారు.

రోడ్డు ప్రమాదాలకు దూరంగా ఉండండి: కలెక్టర్



బొర్రాలోని పలు సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్ దినేశ్‌కుమార్

అనంతగిరి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): వాహనదారులు పరిమితికి మించి వేగంగా ప్రయాణించి కుటుంబాలకు శోకాన్ని మిగల్చవద్దని కలెక్టర్ దినేశ్‌కుమార్ హితవు పలికారు.. మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన బొర్రాగుహలు వద్ద డీఎస్పీ ఎస్కే షెహబాజ్ ఆధ్వర్యంలోని రోడ్డుభద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం అవగాహనకు బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేశ్‌కుమార్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం తదితర కారణాలతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. యువత వ్యసనాల కు బానిసై కుటుంబాలకు భారంగా మారుతున్నారని విచారం వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు మంచి నడవడికను అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు..వాహన రికార్డులు, లైసెన్స్‌తో పాటుగా హెల్మెట్ తప్పనిసరిగా ఉం డాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అరకు సీఐ హిమగిరి, అనంతగిరి, అరకు, డుంబ్రిగుడ ఎస్ఐలు శ్రీనివాసరావు, పాపినాయుడు, గోపాలరావు, పోలీస్ సిబ్బంది గిరి, వైకుంఠం, డొంబు, టీడీపీ నేత పి.జగన్‌బాబు, తదితరులున్నారు.

224 కిలోల గంజాయి స్వాధీనం



గంజాయితో పట్టుబడిన నిందితులను చూపుతున్న డీఎస్పీ, సిబ్బంది

సబ్బవరం, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి- ఆనందపురం జాతీయ రహదారిలోని మర్రిపాలెం టోల్‌గేటు వద్ద 224 కిలోల గంజాయిని సబ్బవరం పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనలో ఐదుగుర్ని అరెస్టు చేయడంతో పాటు ఓ వ్యాన్, నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ తెలిపిన వివరాలి. ఆనందపురం నుంచి అనకాపల్లి వైపు ఓ వ్యాన్‌లో గంజాయి తరలిస్తున్నట్టు సీఐ రమణకు శనివారం ముందస్తు సమాచారం అందింది. ఈ మేరకు సాయంత్రం మర్రిపాలెం టోల్ గేటు వద్ద ఎస్ఐ పి.సింహాచలం సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. ఇంతలో మహారాష్ట్ర రిజిస్ట్రేషన్‌తో ఉన్న వ్యాన్‌ను గుర్తించి తనిఖీ చేయగా అందులో 108 ప్యాకెట్లలో 224 కిలోల గంజాయి పట్టుబడింది. ఈ గంజాయిని ఆనందపురం వద్ద లోడ్ చేసి మహారాష్ట్రలోని కొల్హాపూర్‌కు తరలిస్తున్నట్టు వారు వెల్లడించారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.11.20 లక్షలు ఉంటుందని డీఎస్పీ చెప్పారు. అనంతరం జి.మాడుగులకు చెందిన దూకరి రమణమూర్తి, దుర్గా బాలరాజు, కొల్హాపూర్‌కు చెందిన అనిల్ సురేష్, రాహుల్ రాకేష్, సుమిత్ అమిత్ బాటింగేలను అరెస్టు చేశామన్నారు. వ్యాన్ డ్రైవర్‌ను అరెస్టు చేయాల్సి ఉందన్నారు.ఈ సమావేశంలోసీఐ పిన్నింటి రమణ, ఎస్ఐ పి.సింహాచలం పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో సత్తాచాటిని వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు



విశ్వ విద్యాలయ అధికారుల నుంచి ధ్రుపత్రాలందుకుంటన్న విద్యార్థినులు

చింతపల్లి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఆచార్య ఎన్‌జీరంగా విశ్వవిద్యాలయం పరిధి అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలల రాష్ట్ర స్థాయి క్రీడలు, కల్చరల్ పోటీల్లో స్థానిక విద్యార్థులు సత్తాచాటారు. నంద్యాల జిల్లా మహానంది వ్యవసాయ కళాశాలలో అధికారులు రాష్ట్ర స్థాయి క్రీడలు, కల్చరల్ పోటీలు నిర్వహించారు. స్థానిక విద్యార్థిని వంతల అమృత సోలో సింగింగ్‌లో ప్రథమ స్థానం, గ్రూప్ డ్యాన్స్ విభాగంలో థింసా నృత్యం ప్రదర్శించిన విద్యార్థినులు ప్రథమ స్థానం సాధించారు. వీరిని ఏడీఆర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి, అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థులకు రాత సామగ్రి పంపిణీ

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుమ్మళ్లగొంది గ్రామంలో నున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోవిద్యార్థులకు స్థానిక ఉప తహసీల్దార్ దుమంతి సత్యనారాయణ రాత సామగ్రిని పంపిణీ చేశారు. శనివారం పాఠశాలను సందర్శించిన ఉప తహసీల్దార్ విద్యార్థులకు అవసరమైన పలకలు, పుస్తకాలు, పరీక్ష అట్టలు, పెన్నులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు ధార ప్రసాద్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై కళాజాత ప్రదర్శన

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) :స్థానిక ఎస్‌బీఐ మేనేజర్ శ్రీనివాసరా వు ఆధ్వర్యంలో మండలంలోని సుజనకోట, కించాయిపుట్టు పంచాయతీల పరిధిలో పలు గ్రామాల్లో శనివారం ఆర్థిక, సైబర్ నేరాలు, అక్షరాస్యతలపై కళాజాత నిర్వహించారు. రాజమహేంద్రవరానికి చెందిన విభూతి బ్రదర్స్ బృందం మెజీషియన్, మ్యాజిక్ షో, వీధి నాటిక, జానపద గీతాలతో అవగాహన కల్పించారు.ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి పథకం, ముద్ర రుణాలు, జనరల్ ఇన్సూరెన్స్‌లపై కళాజాత ప్రదర్శన చేపట్టారు.

నేడు వెన్నెలమ్మ వార్షికోత్సవం

జి.మాడుగుల, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : బంధవీధి గ్రామంలో వెలిసిన వెన్నెలమ్మ తల్లి 22వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలయ ఆవరణలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పాల్గొనాల్సిందిగా వారు కోరారు.